# ఇందిరమ్మ ఇళ్లు మాకివ్వరా?



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 14 మే, 2026 | పేజీలు : 08

## విద్య ,వైద్యానికి జగిత్యాల కేంద్రం



### జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** విద్య వైద్యానికి జగిత్యాల ఒక కేంద్రంగా మారబోతోందని దీనికి అందరి సహకారం అవసరమని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జగిత్యాల పద్మనాయక కళ్యాణ మండపం లో జగిత్యాల నియోజకవర్గ స్థాయి విద్యా వారోత్సవాల్లో భాగంగా సర్పంచులు,కౌన్సిలర్లకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్య అతిథిగా జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితమన్నారు.నేను విద్య అభివృద్ధి కి చిత్తశుద్ధి తో పని చేస్తున్నానన్నారు.ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పన కోసం,అమ్మ ఆదర్శ పాఠశాల స్కీమ్ లో ప్రభుత్వం కృషి చేస్తోందని ,విద్యార్థులకు మంచి డైట్,కాస్మొటిక్,నాణ్యమైన భోజనం,దుస్తులు,అన్ని వసతులు కల్పించే విదంగా ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదువే పేద మధ్యతరగతి పిల్లలకు అండగా ఉపాధ్యాయులు నిలిచి మంచి ఫలితాల సాధన కోసం కృషి చేయాలని అన్నారు.విద్య తో వికాసం అని,విద్య తో సామాజిక ఆర్థిక అసమానతలు తొలగుతాయి అని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో హాజరు శాతం పెరిగే విదంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రవేట్ కి దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా వసతులు ఉన్నాయని పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ వాణి శ్రీనివాస్,ఎంపీడీవోలు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య100 శాతం ప్రజలకు చేరాలి

### పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



తరువాయి 2 లో...

**ప్రజాపక్షం/పెద్దపల్లి :**ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి , అందిస్తున్న నాణ్యమైన విద్య ఫలాలు 100 శాతం ప్రజలకు చేరేలా స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు.99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రాణాలకు కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా శాఖకు సంబంధించిన కార్యక్రమాలు పై సర్పంచులు,కార్పొరేటర్లు, మున్సిపల్ కౌన్సిలర్లతో బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత రెండేళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. కొత్త తరగతి గదుల నిర్మాణం, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సమస్యల పరిష్కారం, పెయింటింగ్ తదితర పనులు చేపట్టామని చెప్పారు.ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన మార్పు స్పష్టంగా కనిపిస్తోందని,రాబోయే 5 నుండి 10 సంవత్సరాల వరకు ఉపయోగపడే విధంగా మౌలిక వసతులు సృష్టిస్తున్నామని అన్నారు.

## పశువుల రవాణాలో పరిరక్షణ కరువు

### పచ్చిగడ్డి, తాగునీరు లేకుండా వందల కిలోమీటర్ల ప్రయాణం

### మెడికల్ రిపోర్ట్ ఉంటే చాలు చెక్‌పోస్టుల్లో అనుమతులా..?

**ప్రజాపక్షం /సిర్పూర్-టి :** సిర్పూర్‌టి మండల పరిధిలో పశువుల రవాణా పేరుతో జరుగుతున్న అక్రమ వ్యాపారం పై తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి.రవాణా వాహనాలలో పశువులకు కనీస పరిరక్షణ లేకుండానే వందల సంఖ్యలో తరలింపులు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పచ్చిగడ్డి, తాగునీరు వంటి ప్రాథమిక సదుపాయాలు లేకుండా ఇంచుమించు 120 నుంచి 150 కిలోమీటర్ల దూరం వరకు మరికొన్ని హైదరాబాద్ వరకు పశువులను మార్కెట్లకు తరలిస్తున్నట్లు సమాచారం.సిర్పూర్‌టి, కౌటాల మండలాల మీదుగా ప్రతిరోజూ అనేక వాహనాలలో పశువుల రవాణా కొనసాగుతున్నప్పటికీ, అధికారుల తనిఖీలు కేవలం పత్రాలకే పరిమితమవుతున్నాయని విమర్శలు వస్తున్నాయి.



తరువాయి 2 లో...

## ధాన్యం తరలింపును వేగవంతం చేయాలి

### కొనుగోలు కేంద్రాల్లో నిల్వలు లేకుండా చర్యలు : కలెక్టర్ భవేశ్ మిశ్రా

**ప్రజా పక్షం/నిర్మల్ టౌన్ :** మొక్కజొన్న, వరి ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్.పి. జానకీ షర్మిలతో కలిసి ఆయన ధాన్యం గోదాములకు తరలింపు ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇప్పటికే టోల్ ప్లాజాలు, చెక్‌పోస్టుల వద్ద ఖాళీ లారీలను గుర్తించి ధాన్యం తరలింపునకు వినియోగిస్తున్నామని తెలిపారు. అవసరానికి



తరువాయి 2 లో...

## సిబిఎస్ఇలో ఆల్ఫోర్స్ విద్యార్థుల జయకేతనం



**ప్రజాపక్షం/కరీంనగర్:**సిబిఎస్ఇ 12 తరగతి ఫలితాల్లో ఆల్ఫోర్స్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి జయకేతనం ఎగురవేశారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తెలిపారు. వావిలాలపల్లిలోని ఆల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను నరేందర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ చక్కటి ప్రణాళికలను సరైన పద్ధతిలో సమీక్ష నిర్వహణ ద్వారా విద్యార్థులచే విజయాలను సులభంగా సాదింప చేయవచ్చని అన్నారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అత్యుత్తమ ప్రమాణాలు పాటించడమే కాకుండా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన అధ్యాపకులచే బోధన అందిస్తూ అగ్రగామిగా నిలుపుతున్నామన్నారు. అన్ని విభాగాల్లో పై చేయి సాధించడం, ఇప్పటివరకు ప్రకటించినటువంటి అన్ని రకాల పరీక్షల ఫలితాల్లో స్ఫూర్తిదాయకమైన మార్కులతో ఆదర్శంగా నిలిచిందని సంతోషం వ్యక్తం చేశారు.సిబిఎస్ఇ 12 తరగతి ఫలితాల్లో 7గురు విద్యార్థులు 460 పైగా సాధించారని, 47 మంది విద్యార్థులు 400 మార్కులు పైగా సాధించడం చాలా గొప్ప విషయమని చెప్పారు. పిసీఎం విభాగంలో వి. శ్రేయాస్ రెడ్డి,475 మార్కులతో పాఠశాలలో ప్రథమ స్థానంలో నిల్చాడని, జి.చైత్ర 471 మార్కులు, ఎన్.రత్నప్రకాష్ 469 మార్కులు, బి.లిఖిత్ సాయి 461 మార్కులు, కే. ఐశ్వర్య 4 58 మార్కులు, హర్షఫ్ అర్మాన్ 456 మార్కులు, వి.సాయి హ ర్షిత్ 456 మార్కులు, బి రోహిత్ 455 మార్కులు, ఎన్.కావ్య & జె.సరయు 450 మార్కులు, తదితరులు మంచి మార్కులు సాధించారని హర్షం వ్యక్తం చేశారు. పిసిబి విభాగంలో డి.రుత్విక్, 476 మార్కులు తో పాఠశాలలో ప్రథమస్థానంలో నిలిచాడని, పి.శృత్విక 472 మార్కులు, డి.శ్రేయన్స్ 462 మార్కులు , తదితరులు అత్యుత్తమ మార్కులు సాధించారని చెప్పారు అధ్యాపకుల యొక్క నిరంతర కృషితో మరియు తల్లిదండ్రుల సహకారంతో ఈ అద్భుతమైన ఫలితాలు సాధ్యమవుతున్నాయన్నారు. గత 36 సంవత్సరాలుగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు ప్రపంచ ప్రమాణాలను పాటిస్తూ భారతదేశంలో గుర్తింపు పొందిన బోధనా సిబ్బందితో బోధిస్తూ అగ్రగామిగా ఉంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**ప్రజాపక్షం/ వేములవాడ:** పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ, గుర్రవానిపల్లె, వేములవాడ పట్టణంలో పలు వార్డుల్లో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన గుర్రవానిపల్లె గ్రామ బస్ సెల్టర్ ను రాష్ట్ర ప్రభుత్వ విప్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.
వేములవాడ అర్బన్ మండలం గుర్రం వానిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్‌ను బుధవారం వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామస్తులు, ప్రయాణీకులు ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ షెల్టర్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండి రాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## సెంట్రల్ ఫిలిం, సెన్సార్ బోర్డు మెంబర్‌గా రాపాక ప్రవీణ్

ప్రజాపక్షం/మానకొండూర్:మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ రాపాక ప్రవీణ్ ను సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ గా నియమిస్తున్నట్లు బుధవారం సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం సర్టిఫికేషన్ రీజినల్ ఆఫీసర్ డాక్టర్ రాహుల్ గౌలికర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్,కు అలాగే బిజెపి జిల్లా అధ్యక్షుడుగంగాడి కృష్ణారెడ్డి, పార్లమెంటు సభ్యుడు బోయినపల్లి ప్రవీణ్ రావు జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈనుగొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి, గుర్రాల వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : ప్రభుత్వ పాఠశాల విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునేలా ప్రోత్సహిస్తామని అందుకు ప్రభుత్వం చేపట్టే ఏ కార్యక్రమం అయినా విజయవంతం చేయడంలో ముందుంటామని సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ జిందం కళచక్రపాణి అన్నారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తేదీ 11.5.2026 నుండి తేదీ 17.5.2026 వరకు నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలలో భాగంగా నియోజకవర్గస్థాయి గ్రామ సర్పంచులకు, మున్సిపల్ పాలకవర్గ సభ్యులకు ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కళ చక్రపాణి, ఆర్ డి ఒవెంకటేశ్వర్లు, డిఇఒ జగన్మోహన్ రావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మాధ్యమంలో విద్యాబోధనను ప్రతిభావంతులైన నైపుణ్యం గల ఉపాధ్యాయులచే చేపడుతున్నారన్నారు. పదవ తరగతి పరీక్షల్లో ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సభ్యులు, ఏఎంసి చైర్మన్లు, నియోజకవర్గ పరిధిలోని మండల విద్యాశాఖ అధికారులు, సర్పంచులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నేత

ప్రజాపక్షం/ముత్తారం :పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామానికి చెందిన జెట్టావేన రాజయ్య కుమారుడు దేవేందర్ – మనుష వివాహ వేడుక బుధవారం అత్యంత వైభవంగా జరిగింది.ఈ శుభకార్యానికి పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళ్యాణ వేదికపై నూతన వధూవరులను సర్పంచ్ సిలివేరి జ్యోతి లక్ష్మణ్ తో కలిసి పుష్పగుచ్ఛంతో అభినందించి,అక్షింతలు వేసి ఆశీర్వదించారు.హాజరైన వారిలో చొప్పరి సదానందం,సర్పంచ్ చిలివేరి జ్యోతిలక్ష్మణ్,వార్డు సభ్యులు , కళావేన దేవరాజ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# బ్లడ్ క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మక మార్పులు

### సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ ప్రముఖ హెమటాలజిస్ట్ వైద్యులు శ్రీనివాస్ చక్రవర్తి



ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ :రక్త క్యాన్సర్ చికిత్స రంగంలో ఆధునిక సాంకేతికతలు, అత్యాధునిక వైద్య పద్ధతులు విప్లవాత్మక మార్పులకు దారితీస్తున్నాయని ప్రముఖ హెమటాలజిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ చక్రవర్తి తెలిపారు. కరీంనగర్ యశోద మెడికల్ సెంటర్ లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంతో పోలిస్తే ప్రస్తుతం బ్లడ్ క్యాన్సర్ చికిత్స మరింత ఖచ్చితంగా,సమర్థవంతంగా మారిందన్నారు.బ్లడ్ క్యాన్సర్ చికిత్సలో ప్రస్తుతం "టార్గెటెడ్ మెడిసిన్స్,ఇమ్యూనో థెరపీ" కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన వివరించారు. ఈ ఆధునిక చికిత్సల వల్ల ఆరోగ్యకరమైన కణాలకు నష్టం కలగకుండా కేవలం క్యాన్సర్ కణాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుని చికిత్స అందించడం సాధ్యమవుతోందన్నారు. "ప్రెసిషన్ థెరపీ" ద్వారా రోగి పరిస్థితిని బట్టి ప్రత్యేక చికిత్స అందిస్తున్నామని, దీనివల్ల చికిత్స ఫలితాలు మరింత మెరుగుపడుతున్నాయని చెప్పారు. అలాగే "కార్–టి సెల్ థెరపీ"ను "లివింగ్ డ్రగ్"గా అభివర్ణిస్తూ, రోగి స్వంత కణాలను శిక్షణ ఇచ్చి క్యాన్సర్ కణాలపై పోరాడే విధంగా మార్చడం ఈ విధానంలోని ప్రత్యేకత అని తెలిపారు. ఈ థెరపీ ద్వారా కొన్ని క్లిష్టమైన రక్త క్యాన్సర్ కేసుల్లో కూడా ఆశాజనక ఫలితాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. గతంలో అందుబాటులో లేని పలు అధునాతన చికిత్సలు ఇప్పుడు భారతదేశంలో కూడా సామాన్య ప్రజలకు అందుబాటులోకి వస్తుండటం వైద్య రంగంలో సానుకూల పరిణామమని డాక్టర్ శ్రీనివాస్ చక్రవర్తి పేర్కొన్నారు. మార్కెటింగ్ సిబ్బంది శ్రీకాంత్, మహేందర్ పాల్గొన్నారు.

# మైనర్ బాలికకు అన్యాయం జరిగితే మహిళా నేతలు నోరు మెదపరా?

### కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత




ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : ఒక మైనర్ బాలికకు అన్యాయం జరుగుతే ఏ ఒక్క బిజెపి మహిళా నాయకురాలు కూడా నోరు మెదపడం లేదని ఎందుకంటే వీళ్లకు పార్టీ మాత్రమే ముఖ్యంమని మహిళలు ముఖ్యం కాదని నిరూపించుకున్నారని కాంగ్రెస్ మహిళ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత నలినీకాంత్ విమర్శించారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన మంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఒక 17 ఏళ్ల బాలిక తో ఆయన కుమారుడు బండి భగీరథ అసభ్యంగా ప్రవర్తించడం దుర్మార్గం అన్నారు. మైనర్ బాలికలను మోసం చేసే ఇలాంటి ఎవరైనా వెంటనే ఉరి తీయాలన్నారు. అమ్మాయిలంటే అంతగా చులకనగా కనిపిస్తున్నారా ? అమ్మాయి పోలీసులను ఆశ్రయిస్తే అధికారాన్ని అడ్డుపెట్టుకొని అమ్మాయిని ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుమల స్వరూప తిరుపతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోడం అరుణ, సామల రోజా, వీర్నపల్లి మండల అధ్యక్షురాలు సుమలత, పుష్పలత సత్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ సేఫ్టీ అవగాహన ర్యాలీ




ప్రజాపక్షం /కరీంనగర్ టౌన్:రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరు పాటించి సురక్షితంగా వారి గమ్యస్థానాలను చేరుకోవాలని టాటా ఏఐజి రీజినల్ హెడ్ వివేకానంద తెలిపారు. బుధవారం టాటా ఏఐజి హెల్త్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో కరీంనగర్ ఆర్ అండ్ బి సర్కిల్ నుంచి ప్రతిమ చౌరస్తా వరకు ర్యాలీ చేపట్టి,రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి రీజినల్ హెడ్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారు రహదారులపై రోడ్డు భద్రత నియమాలను తప్పక పాటించాలన్నారు. నియమాలను పాటించకపోవడం,అజాగ్రత్తగా డ్రైవ్ చేయడం, మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గణాంకాల ప్రకారం దేశంలో నిమిషానికి 400పైగా ప్రమాదాలు జరుగుతున్నాయని వారిలో సుమారు నలుగురు మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాహన చోదకులు ప్రమాదాల వల్ల అమూల్యమైన ప్రాణాలను కోల్పోవడం మేగాక వారిపై ఆధారపడిన కుటుంబాలను అనాధలు చేసి కోలుకోలేని స్థితికి కారణమవుతున్నారన్నారు.కరీంనగర్ సీనియర్ ఏరియా మేనేజర్ సంధ్య, రాజకుమార్ లు మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే వారు హెల్మెట్, 4వీలర్ నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ఇన్సూరెన్స్ కలిగివుంటే ఆర్థిక భద్రత చేకూరుతుందని సూచించారు. రోడ్డు నియమాలు పాటించకుండా ప్రమాదలకు గురైతే ఇన్సూరెన్స్ ఉన్నా క్లెయిమ్ ఇవ్వరని తప్పనిసరిగా నియమాలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఎం శేఖర్ రెడ్డి, శ్రీనివాస్, సీనియర్ సీఎస్ఎం నగేష్, సతీష్, మహేందర్, ప్రొద్యూసర్లు, మెంటార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అన్నారు. బుధవారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు చంద్రంపేటలో నర్మెట దుర్గవ్వ నర్సయ్య, భారతి దేవయ్య నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు లు కలిసి నూతన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించాడు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఎవరు ఆందోళన చెందవద్దని అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేపిస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు రాష్ట్రవ్యాప్తంగా బిల్లుల చెల్లింపుల్లో సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. కత్తెరపాక ఎల్లయ్య, గుడిసెట్టి బాలరాజు, తడక వెంకటేశం, మ్యాన సత్యనారాయణ, అబ్బగోని లచ్చయ్య, కోలకని రాజేశం, ఆడెపు ప్రసాద్, సదుల గంగాధర్, కోలకాని ఎల్లయ్య, ఎర్ర నర్సయ్య పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య100 శాతం ప్రజలకు చేరాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ విద్యాసంస్థల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను స్థానిక ప్రజాప్రతినిధులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని కోరారు. పనుల నాణ్యతను కాపాడేలా చూడాలని, స్థానిక అవసరాలకు అనుగుణంగా అవసరమైన మార్పులు సూచించవచ్చని తెలిపారు.మౌలిక వసతుల అభివృద్ధితో పాటు పిల్లల విద్యా నాణ్యత పెంపుపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించే తల్లిదండ్రులఉపాధ్యాయుల సమావేశాల్లో ప్రజాప్రతినిధులు పాల్గొనాలని సూచించారు.ఉపాధ్యాయుల హాజరులో పారదర్శకత కోసం పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలోనే మొదటిసారిగా ఎఫ్ఆ రివ్‌ఎస్‌విధానాన్ని అమలు చేసిందని తెలిపారు. ఇటీవల నిర్వహించిన సర్వేలో బోధన నాణ్యతలో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని కలెక్టర్ తెలిపా రు.ప్రభుత్వం చేస్తున్న కృషి ప్రస్తుతం సుమారు 60 శాతం మందికి మాత్రమే చేరుతోందని, స్థానిక ప్రజాప్రతినిధులు కూడా చురుకుగా భాగస్వామ్యం అయితే నాణ్యమైన విద్య ఫలాలు 100 శాతం ప్ర జలకు చేరుతాయని అన్నారు.అధికారులు అన్ని వివరాలు అందిస్తారని, స్థానిక ప్రజాప్రతినిధులు క్రమం తప్పకుండా పాఠశాలలను సందర్శించి బోధన విధానం, విద్యార్థుల్లో నైపుణ్యాల అభివృద్ధి ఎలా జరుగుతోందో పరిశీలించి సూచనలు ఇవ్వాలని కోరా రు. కేవలం మౌలిక వసతులపైనే కాకుండా విద్యా ప్రమాణాలపై కూ డా సమీక్ష చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి శారద, అకాడమిక్ మానిటరింగ్ అధికారి పీఎం. షేక్ ,సెక్టోరియల్ ఆఫీసర్ మల్లేశం,జిసిడిఓ కవిత,ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పశువుల రవాణాలో పరిరక్షణ కరువు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా చెక్‌పోస్టుల వద్ద పశువైద్య అధికారుల మెడికల్ రిపోర్ట్ ఉంటే సరిపోతుందన్న విధంగా వాహనాలను అనుమతిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.స్థానిక రైతుల పేర్లతో రవాణా పత్రాలు చూపించినప్పటికీ, వాస్తవానికి మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్,ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి తక్కువ ధరలకు పశువులను కొనుగోలు చేసి, తెలంగాణ సరిహద్దులోని కౌటాల మార్కెట్ పేరుతో పెద్ద ఎత్తున తరలింపులు జరుగుతున్నాయని సమాచారం.ఈ వ్యవహారంలో మధ్యవర్తులు, అక్రమ వ్యాపారులు కోట్ల రూపాయల వ్యాపారం నిర్వహిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.పశువుల రవాణాకు సంబంధించిన నిబంధనల ప్రకారం బొలెరో ఒక్కో వాహనంలో పరిమిత రెండు. ఐచర్ వ్యాన్ లో ఆరు మాత్రమే పశువులను తరలించాలి.పశువులకు గాయాలు కాకుండా తగిన స్థలం కల్పించాలి. ప్రయాణ సమయంలో తాగునీరు, ఆహారం అందుబాటులో ఉండాలి. అనారోగ్యంతో ఉన్న లేదా గాయపడిన పశువులను రవాణా చేయరాదు. అలాగే పశువైద్య అధికారుల ఫిట్‌నెస్ సర్టిఫికెట్, యజమాని వివరాలు, కొనుగోలు రశీదులు తప్పనిసరిగా ఉండాలి. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఈ నిబంధనలు అమలు కావడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అయినప్పటికీ సంబంధిత శాఖల అ ధికారులు సమగ్ర తనిఖీలు చేయకపోవడం పలు అనుమానాలకు తా విస్తోంది.అక్రమ పశువుల రవాణాపై జిల్లా స్థాయి ప్రత్యేక బృందాల తో తనిఖీలు నిర్వహించాలని, చెక్‌పోస్టుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని ప్రజలు డిమాండ్ చే స్తున్నారు. అలాగే రైతుల పేర్లతో జరుగుతున్న నకిలీ రవాణా పత్రాల వ్యవహారంపై విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ధాన్యం తరలింపును వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అనుగుణంగా మరిన్ని లారీలు సమకూర్చుకోవాలని సూచించారు. లారీలు సమకూర్చే ప్రాంతాలు, అన్‌లోడింగ్ కేంద్రాల వద్ద రెవెన్యూ, పోలీస్ వ్యవసాయ తదితర శాఖల సిబ్బందిని షిఫ్టులవారీగా నియమించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ ధాన్యం సంచులు న్వి ఉండకూడదని స్పష్టం చేశారు. అవసరమైతే స్థానిక కూలీలను హమాలీలుగా నియమించుకోవాలని తెలిపారు. 25 నుండి 30 కిలోమీటర్ల పరిధిలో అన్‌లోడింగ్ పాయింట్లు ఉన్న కేంద్రాల నుండి ట్రాక్టర్ల ద్వారా ధాన్యం రవాణా చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ గోదాములతో పాటు ప్రైవేటు గోదాములు, రైతు వేదిక లు తదితర ప్రాంతాల్లో కూడా ధాన్యం నిల్వ చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లా ఎస్.పి. మాట్లాడుతూ, వరి, మొక్కజొన్న ధాన్యం తరలింపు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యేందుకు పోలీస్ శాఖ నుంచి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. చెక్‌పోస్టులు, టోల్‌ప్లాజాలు, ఇతర తనిఖీ కేంద్రాల్లో తగిన పోలీసు సిబ్బందిని నియమిస్తామని చెప్పారు. రైతుల నుంచి ఎవరైనా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఏ.ఎస్.పి. సాయి కిరణ్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్.డి.ఓ. రత్నకళ్యాణి, డి.ఎస్.పి. శ్రీనివాస్, పౌర సరఫరాల అధికారులు, మేనేజర్లు, రాజేందర్, సుధాకర్, డి.ఎం. మార్క్‌ఫెడ్ మహేష్, డి.ఆర్.డి.ఓ. విజయలక్ష్మీ వ్యవసాయ అధికారి అంజిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల తాగునీటి కోసం కృషి



**ప్రజాపక్షం/వీర్నపల్లి:** వేసవి కాలంలో వన్య ప్రాణుల తాగునీటి కోసం వీర్నపల్లి ఉపసర్పంచ్ జక్కుల నరేష్ స్వచ్ఛందంగా తన వంతు కృషి చేస్తున్నారు. రోజురోజుకి పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో అడవి జంతువులు తాగునీటి కోసం ఇబ్బందిపడకుండా ఉండేందుకు ప్రతిరోజూ నీటి తొట్టెలను నింపిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవి జంతువులను కాపాడటం అంటే ప్రకృతిని కాపాడినట్టే అని, ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని,అడవి జీవాల సంరక్షణకు సహకరించాలని కోరారు. గ్రామ ప్రజలు, పర్యావరణ ప్రేమికులు నరేష్ ను అభినందించారు.

## గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని తిప్పని వెంకటేశం నూతనంగా నిర్మించిన గృహప్రవేశ మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ వేడుకకు ముఖ్యఅతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,గ్రామ సర్పంచ్ పేగుడ తిరుమలకుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు నూతన గృహంలోకి అడుగుపెట్టిన తిప్పని వెంకటేశం కుటుంబ సభ్యులకు పుష్పగుచ్ఛాలు అందించి,శుభాకాంక్షలు తెలియజేశారు.ఆ ఇల్లు ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు కాశీవోజ్జుల శ్రీనివాస్,ఉపసర్పంచ్ సింగనవేన సదయ్య,వార్డు సభ్యుడు బుర్ర రవీందర్,కాంగ్రెస్ నాయకుడు చుంచు లింగయ్య తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ధర్మపురి కోర్టుకు లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా రమేష్ నియామకం

**ప్రజాపక్షం/ధర్మపురి :** తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ హైదరాబాద్ ఆదేశాల మేరకు జగిత్యాల ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ & సెషన్స్ జడ్జికమ్‌చైర్‌పర్సన్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సి. రత్న పద్మావతి ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జికమ్‌జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టుకు లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా నేరేళ్ల గ్రామానికి చెందిన న్యాయవాది జాజాల రమేష్ ను నియమించారు.జిల్లా కోర్టు న్యాయమూర్తి ఆదేశాల మేరకు న్యాయవాదిని నియమించుకునే ఆర్థిక స్థోమత లేని వారికి ఉచిత న్యాయ సహాయం అందించనున్నారు.అవసరమైన అర్హులైన వారికి మాత్రమే లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ద్వారా న్యాయ సేవలు అందించబడతాయని రమేష్ తెలిపారు.

# విద్యతోనే దేశ భవిష్యత్తు నిర్మాణం

### సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**ప్రజాపక్షం/కరీంనగర్:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అర్బన్, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలాలకు సంబంధించిన కార్పొరేటర్లకు, సర్పంచులకు ఒక రోజు కార్యశాలను స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల విద్య కోసం అధిక నిధులు వెచ్చిస్తుందని విద్యాభివృద్ధి కోసం వినూత్నమైన కార్యక్రమాలను చేపడుతుందని పేర్కొన్నారు. ఏ దేశమైనా మౌలికంగా అభివృద్ధి చెందాలంటే విద్యాపరంగా అభివృద్ధి పథంలో పయనించాలని విద్యాభివృద్ధి జరిగితేనే దేశాభివృద్ధి జరుగుతుందని వారు తెలిపారు. ఈ ప్రభుత్వం విద్యార్థుల కోసం ఉచిత నోటు పుస్తకాలను,పాఠ్య పుస్తకాలను, వర్క్ బుక్కులను ఇవ్వడంతో పాటు పిల్లలు ఉదయమే అల్పాహారం తీసుకోకుండా పాఠశాలకు వెళ్తే చెప్పే పాఠాలు సరిగా అర్థం కాకుండా ఉండే ప్రమాదం ఉందని వచ్చే విద్యా సంవత్సరం నుండి అల్పాహార పథకం కూడా ప్రవేశపెడుతుందని వారు పేర్కొన్నారు. పాఠశాల విద్యకు అవసరమైన ఎన్నో మౌలిక సదుపాయాలను ప్రభుత్వం సమకూర్చుతుందని ఇందులో భాగంగా పూర్వ ప్రాథమిక విద్య కోసం ప్రీ ప్రైమరీ పాఠశాలలు ఏర్పాటు చేసి ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన ఏర్పాటు చేయడం, తెలంగాణ పబ్లిక్ స్కూల్ పేరుతో ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు ఒకే ఆవరణలో పాఠశాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.. విద్యార్థులకు స్కూల్ కిట్ తో పాటు వివిధ రకాలైన సదుపాయాలు, స్టెమ్ లాంటి ఎన్నో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అందించే కార్యక్రమాలు ఈ ప్రభుత్వం చేపట్టిందని వారు పేర్కొన్నారు. సర్పంచులు కార్పొరేటర్లు అవగాహన కల్పించుకొని పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు చేయూతనందించుటకు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరముందని సూచించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి కుందారపు మహేశ్వర్, డైట్ ప్రిన్సిపాల్ , ఇంచార్జ్ అసిస్టెంట్ డైరెక్టర్ జిల్లా విద్యాశాఖ శ్రీ రామ్ మొండయ్య, మండల విద్యాధికారులు ఆనందం,బద్రయ్య,వాసవి, సిడిపిఓ ,జిల్లా సైన్స్ అధికారి చాడ జయపాల్ రెడ్డి గారు, జి సి డి ఓ ఉమ, ఆర్ పి లు గాజుల రవీందర్, కేవీస్ అనంతాచార్య,ఖాజా మంజూరలి తదితరులు పాల్గొన్నారు.

## గోవుల అక్రమ రవాణా, గోవధ నివారణపై ప్రత్యేక దృష్టి

### డిజిపి సి.వి ఆనంద్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని రాష్ట్ర డీజీపీ సి.వి ఆనంద్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈమేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలు, కమిషనరేట్ల పోలీసు అధికారులు,సంబంధిత శాఖల అధికారులతో రాష్ట్ర డీజీపీ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు.బక్రీద్ పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో, పరస్పర సామరస్యంతో జరుపుకునేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని డీజీపీ తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా చట్టవిరుద్ధ కార్యకలాపాలు, అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యేకంగా గోవుల అక్రమ రవాణా, గోవధ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన నిఘా ఉంచాలని పేర్కొన్నారు. సంతల్లో కొనుగోలు చేసిన పశువులకు సంబంధిత పశు వైద్యాధికారులచే జారీ చేసిన ఆరోగ్య ధృవీకరణ పత్రాలు, రవాణా అనుమతి పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని స్పష్టం చేశారు.పత్రాలు లేకుండా పశువులను రవాణా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలు,చెక్‌పోస్టులు,ప్రధాన రహదారులు,పశువుల రవాణా ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి 24 గంటల నిఘా కొనసాగించాలని ఆదేశించారు. సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం, మత విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు, వదంతులు వ్యాప్తి చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అలాంటి పోస్టులను వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ,డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సి.ఐ రవి, డిటిఓ లక్ష్మణ్ , రెవెన్యూ, వెటర్నరీ శాక అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా పోలీస్ అధికారులు

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** రైతులు పండించిన వరి, మొక్కజొన్న ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు కేంద్రాలు మరియు గోదాములకు తరలించేందుకు అవసరమైన వాహనాలను అందించాలని పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి గోదావరిఖని లారీ అసోసియేషన్ ప్రతినిధులను కోరారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి గంగానగర్‌లో ఉన్న లారీ అసోసియేషన్ కార్యాలయాన్ని పెద్దపల్లి డిసిపి బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్‌పెక్టర్ ప్రసాద్ రావుతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా పిఏసిఎస్ వ్యవసాయ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియకు పూర్తి సహకారం అందించాలని కోరారు.రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ధాన్యం రవాణా సజావుగా జరిగేందుకు తగిన సంఖ్యలో లారీలు మరియు ఇతర వాహనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు.రైతుల కష్టానికి తగిన ఫలితం అందేలా అధికారులు, రవాణాదారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ధాన్యం నిల్వలు ఆలస్యం కాకుండా వేగవంతమైన రవాణా సదుపాయం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.లారీ అసోసియేషన్ సభ్యులు కూడా రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన వాహనాలను అందించి పూర్తిస్థాయిలో సహకరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,అసోసియేషన్ సభ్యులు,లారీ యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## పరిహారం చెల్లించకుండా పనులు చేయనివ్వం

**ప్రజాపక్షం/ముత్తారం :** తమకు రావాల్సిన నష్టపరిహారం చెల్లించకుండా వ్యవసాయ భూముల్లో రోడ్డు విస్తరణ పనులు చేయడానికి వీల్లేదని భూనిర్వాసిత రైతులు తెగేసి చెప్పారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పోతారం, ఓడేడ్ గ్రామంలో బుధవారం నేషనల్ హైవే (ఎన్‌హెచ్) రోడ్డు విస్తరణ పనులను రైతులు అడ్డుకున్నారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ భూసేకరణకు సంబంధించిన సమస్యలపై తాము పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరించకుండా, పరిహారం ఇవ్వకుండా ఇప్పుడు నేరుగా సాగు భూముల్లోకి వచ్చి పనులు ప్రారంభించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు.రైతులకు న్యాయం చేయకుండా పనులు ముందుకు సాగిస్తే.. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అడ్డుకుంటామని అధికారులను హెచ్చరించారు.రైతుల ఆందోళనతో ఉద్రిక్తత నెలకొనడంతో సమాచారం అందుకున్న రెవెన్యూ,పోలీసు, ఎన్‌హెచ్ అధికారులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రైతుల అభ్యంతరాలను, డిమాండ్లను సావధానంగా విన్నారు. నిర్వాసితుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి,న్యాయం జరిగేలా చూస్తామని అధికారులు హామీ ఇచ్చారు.అధికారుల హామీతో రైతులు తాత్కాలికంగా శాంతించడంతో పరిస్థితి సద్దుమణిగింది.అయితే, వెంటనే పెండింగ్ పరిహారం చెల్లించి తమను ఆదుకోవాలని,లేనిపక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రైతులు స్పష్టం చేశారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో ప్రవేశం కోసం దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** 2026–27 విద్యా సంవత్సరానికి గాను పెద్దపల్లి జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ (రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్) పాఠశాలల్లో 1వ తరగతి, 5వ తరగతుల్లో ప్రవేశం కొరకు జిల్లాకు చెందిన అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థినీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్ నందు 1వ తరగతి (నాన్ రెసిడెన్షియల్) లో 70 సీట్లు, 5వ తరగతి (రెసిడెన్షియల్) లో 73 సీట్లు కేటాయించడం జరిగిందని ఆయన వివరించారు.కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ. 1,50,000/ లోపు, పట్టణ ప్రాంతాల వారికి రూ. 2,00,000/ లోపు ఉండాలని,1వ తరగతి నాన్ రెసిడెన్షియల్ ప్రవేశం కోరే విద్యార్థులు 01.06.2019 నుండి 31.05.2020 మధ్య జన్మించి ఉండాలి, ఒక కుటుంబం నుండి ఒకరికి మాత్రమే ప్రవేశానికి అర్హత ఉంటుందని తెలిపారు.ఆసక్తి గల వారు దరఖాస్తు ఫారాలను మే 16 నుండి జూన్ 05 వరకు జిల్లా కలెక్టర్ కాంప్లెక్స్ లోని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం నుండి పొందవచ్చును. పూర్తి చేసిన దరఖాస్తులను తగిన ధ్రువీకరణ పత్రాలతో (కులం, ఆదాయం, పుట్టిన తేదీ, ఆధార్ కార్డు మొదలైనవి) జతపరిచి జూన్ 06వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు అదే కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.వచ్చిన దరఖాస్తుల నుండి జూన్ 10న లాటరీ పద్ధతి ద్వారా సీట్ల కేటాయింపు నిబంధనల ప్రకారం ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, ఇతర వివరాల కొరకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో లేదా ఫోన్ నెంబర్లు 9618844454, 9989354155 నందు సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బండి సాయి భగీరథ్‌ను అరెస్టు చేయాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** మైనర్ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టిన ఉన్మాది బండి సాయి భగీరథ్ ను వెంటనే పోలీసులు అరెస్టు చేసి కటకటాలకు పంపించాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం రోజున గోదావరిఖని పట్టణ చౌరస్తా వద్ద గులాబీ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. సాయి భగీరథ్ చిత్ర పటానికి చెప్పుల దండ వేసి చెప్పులతో కొట్టారు.అలాగే కేంద్రమంత్రి బండి సంజయ్ చిత్రపటం పై షేమ్ షేమ్ అంటూ గీతలు గీశారు. ఈ సందర్భంగా పోలీసులకు పార్టీ శ్రేణులకు మధ్య ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు నెలల నుంచి బండి సాయి భగీరథ్ చేస్తున్న అకృత్యాలను బండి సంజయ్ తన పదవిని ఉపయోగించుకొని కాపాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా అదే బాలిక కుటుంబం పై హానీ ట్రాప్ ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు.ప్రధానమంత్రి కి సీఎం రేవంత్ రెడ్డి లొంగిపోయాడని,దీంతో సాయి భగీరథ్ ను సిట్ విచారణ పేరుతో బెయిల్ కు ఇచ్చేందుకు అవకాశం ఇస్తున్నారని పేర్కొన్నారు. కేసును తారుమారు చేసే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. భగీరథకు అరెస్టు చేసి రాష్ట్రంలో ఉన్న మహిళలకు భరోసా కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ మెంబర్ తస్లీమా భాను, పర్స స్వాతి, జాహిద్ పాషా, పోలాడి శ్రీనివాస రావు,బూర్ల వంశీకృష్ణ, బొట్ల పోచం, కృష్ణస్వామి,కొండ సురేష్,పోయిల రవి,ఉదయ్, శైలజ, కుమారి,రజిత,ఇంద్ర, భాగ్యల, సరోజన ధరణి ,అనసూయ ,అశ్విని ఉన్నారు.

## పశువులను రోడ్లపై వదిలితే చర్యలు: ఎస్ఐ



**ప్రజాపక్షం/ధర్మపురి :** ఆవులు,ఎద్దులు,బర్రెలు తదితర పశువులను రోడ్డుపై వదిలితే తగిన చర్యలు తీసుకుంటామని ధర్మపురి ఎస్సై గురుక మహేష్ హెచ్చరించారు.ధర్మపురి పట్టణంలో యజమానులు లేకుండా రాత్రి పూట పశువుల సంచారంతో ప్రజలకు ఇబ్బందులు కల్గడం తోపాటు ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయని యజమానులు వాటిని బయటకు వదలిపెట్టకుండా ఇంటి వద్దనే కట్టివేసుకోవాలని,ఎట్టి పరిస్థితుల్లోనూ రాత్రి వేళల్లో బయటకు వదలవద్దని సూచించారు. ఒకవేళ పశువులు రోడ్లపై సంచరిస్తే స్టే ఎనిమల్స్ గా గుర్తించి మున్సిపాలిటీ అధికారుల సహకారంతో వాటిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకునే చర్యలు చేపడతామని పేర్కొన్నారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పశువుల యజమానులు సహకరించాలని అదేవిధంగా అనుమానాస్పద వ్యక్తులు,సంఘటనలు గుర్తిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాల్సిందిగా ఎస్సై మహేష్ కోరారు

## మెట్‌పల్లి న్యాయవాదుల అభిమానాలు వెలకట్టలేనివి




**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** మెట్‌పల్లి న్యాయవాదుల ప్రేమాభిమానాలు వెలకట్టలేనివని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్‌రావు అన్నారు. ఇటీవల మెట్‌పల్లి నుంచి జగిత్యాలకు బదిలీ అయిన సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్‌పల్లిలో 20 నెలలపాటు విధులు నిర్వహించిన సమయంలో బార్ అసోసియేషన్ సభ్యులు చూపించిన ఆప్యాయతలు, ఆదరణ జీవితాంతం మరిచిపోలేనివని పేర్కొన్నారు. ఇక్కడి అనుబంధం మరికొంతకాలం కొనసాగాలని దేవుడు భావించి జగిత్యాలకు బదిలీ చేసినట్టుగా అనిపిస్తోందన్నారు.తన విధి నిర్వహణలో భాగంగా ఎవరినైనా అనుకోకుండా నొప్పించి ఉంటే క్షమించాలని కోరారు. అనంతరం న్యాయవాదులు సీనియర్ సివిల్ జడ్జికి శాలువా కప్పి ఘనంగా సన్మానించి జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి వి. మాధవి, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దయ్యా రాజారాం, మెట్‌పల్లి, కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రామ్ రెడ్డి, తోట అంజనేయులు, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, ఏపీపీలు చెర్లపల్లి ఆనంద్ గౌడ్, జి. ప్రణయ్,ఏజీపీ అబ్బుల్ హఫీజ్, న్యాయవాదులు జిల్లా వెంకటేశ్వర్లు,వడ్డేపల్లి శ్రీనివాస్,కుమారం శ్రీనివాస్,గంధ్ర ప్రవీణ్‌రావు, కంతి మోహన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్‌కు అధిక నిధులు కేటాయించాలి

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర సంక్షేమానికి కట్టుబడి వడ్డెర ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయమని మల్లాపూర్ మండల వడ్డెర సంఘం అధ్యక్షుడు అల్లేపు నరేష్ గురువారం ప్రకటన ద్వారా హర్షం వ్యక్తం చేశారు. అనేక ఇబ్బందులు పడుతున్న వడ్డెర కులస్తులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ కు 2000 రూపాయల కోట్ల నిధులను బడ్జెట్లో కేటాయించి,నామినేటెడ్ పదవుల్లో వడ్డెరలకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. వడ్డెర కార్పొరేషన్ ఛైర్మన్ గా ఎన్నికైన గుంజె రేణుక నారాయణకు,రాష్ట్ర ప్రభుత్వానికి మల్లాపూర్ మండల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలుకృతజ్ఞతలు తెలిపారు.

# రైతులను గాలికొదిలేసిన కాంగ్రెస్ సర్కార్



మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్

**ప్రజాపక్షం/ధర్మపురి :** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ముందస్తు ఏర్పాట్లు చేయకుండా రైతులు తీసుకువచ్చిన ధాన్యం 15 రోజులైనా కొనుగోళ్లు జరుపకపోవడం పట్ల మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తంచేశారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దొంతాపూర్, మగ్గిడి గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి, మక్క జొన్న కేంద్రాలను బుధవారం ఈశ్వర్ పరిశీలించారు. కొనుగోలులో జాప్యం,అవసరమైనన్ని గన్నీ సంచులు అందుబాటులో లేకపోవడం పట్ల జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడారు.ధాన్యం విక్రయానికి వచ్చిన రైతులు రాశులు పోసుకుని గత 15 రోజులుగా కేంద్రాలవద్ద పడిగాపులు కాస్తున్నారని ఈశ్వర్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలో ధాన్యం మక్కల మొత్తం అంచనా వేయకపోవడం,ముందస్తు చర్యల్లో విఫలమవడం వల్ల రైతులకు ఈ పరిస్థితి ఏర్పడిందని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉండి తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసి సకాలంలో చెల్లింపులు చేసినట్లు ఈశ్వర్ తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను శత్రువులాగా భావిస్తోందని దుయ్యబట్టారు. రైతాంగాన్ని గాలికి వదిలేసి నష్టాలకు గురిచేస్తోందని ఈశ్వర్ ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కల్లాల చుట్టూ తిరిగి కేసీఆర్ ప్రభుత్వాన్ని బదనాం చేసిన పెద్దమనిషి ఇప్పుడు రైతుల బాధలు వినడం,కేంద్రాలకు వచ్చి చర్యలు తీసుకోవడం జరగడం లేదని విమర్శించారు.ప్రభుత్వం పై నమ్మకంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చారని,అకాల వర్షాలు కురిస్తే ఏమవుతుందని ప్రశ్నించారు.ఇప్పటికైనా కళ్ళు తెరిచి ప్యాడీ మక్క సెంటర్లకు వచ్చి రైతులతో మాట్లాడాలని,తక్షణమే కొనుగోళ్లు జరిపి లారీలను ఏర్పాటు చేయాలని కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు.మాజీమంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు, రైతులు ఉన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయొద్దు

### జగిత్యాల బీజేపీ నియోజకవర్ ఇంచార్జీ డాక్టర్ భోగ శ్రావణి

**ప్రజాపక్షం/రాయికల్ :** విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయ వద్దని జగిత్యాల బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి భోగ శ్రావణి అన్నారు. రాయికల్ పట్టణంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం నిజామాబాద్ ఎంపీ చేపట్టనున్న ధర్మదీక్షకు ప్రజలు,విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వాలని కోరారు.చదువుల తల్లి స్థలం కోసం, నవోదయ పాఠశాల కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థలం కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం ముందుకు వచ్చి పాఠశాలలను మంజూరు చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా స్థలం కేటాయించకుండా జాప్యం చేస్తోందని విమర్శించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ కుట్రలతో విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల నియోజకవర్గంలో కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేపియాల్సిందిగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ అరవింద్ ధర్మపురిని అడిగిన వెంటనే వారు పిల్లల భవిష్యత్తు కోసం కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేపియడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక నాయకుల నిర్లక్ష్యం వల్ల రెండు సంవత్సరాలుగా విద్యార్థులు నష్టపోతున్నారని, వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. విద్యాభివృద్ధిలో కూడా రాజకీయాలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు.



ఈ నెల 15వ తేదీ లోపు రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించాలని గడువు ఇచ్చామని, ఆలోపు చర్యలు తీసుకోకపోతే జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు.ఈ ధర్మదీక్షకు బీజేపీ రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయనున్నారని తెలిపారు. జగిత్యాల నియోజకవర్గ ప్రజలు, రాయికల్ పట్టణం మరియు మండల ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ భోగ శ్రావణి కోరారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షులు కుర్మా మల్లారెడ్డి, రాయికల్ మండల్ అధ్యక్షులు ఆకుల మహేష్, రాయికల్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెడ ధర్మపురి, 11వ వార్డ్ కౌన్సిలర్ పుల్ల శ్రీధర్, పి.ఏ.సీ ఎస్ ఛైర్మన్ ముత్యం రెడ్డి,కునారపు భూమేష్, రవీందర్ రెడ్డి, వేముల రాము, పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు కృషి



**ప్రజాపక్షం/ధర్మపురి :** ధర్మపురి పురపాలక సంఘం పరిధిలో ప్రజలకు అవసరమైన అన్ని వసతులను కల్పించేందుకు కృషి చేస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి అన్నారు.నగర అభివృద్ధి లో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 10,15 వార్డుల్లో బుధవారం కౌన్సిలర్లు సంగి ఆనంద్,వొజ్జల లక్ష్మణ్ లతో కలిసి చైర్ పర్సన్ నాగలక్ష్మి నూతన సీసీ రోడ్ల పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో వేముల రాజేష్, సీపతి సత్యనారాయణ, కట్ట శ్రీహరి,ఆశెట్టి శ్రీనివాస్,కట్ట శ్రీహరి, చీపిరిశెట్టి రాజన్న, నరెడ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు

**ప్రజాపక్షం /పెగడపల్లి :** తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా పెగడపల్లి,నంచర్ల గ్రామాలలో బుధవారం గృహప్రవేశాలు పండుగ వాతావరణంలో ఘనంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక సహకారంతో ఆయా గ్రామాలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, స్థానిక సర్పంచులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతున్నాయని పేర్కొన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ముందు కు తీసుకెళ్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నూతన గృహాల్లోకి ప్రవేశించిన లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఓరుగల అరుణ శ్రీనివాస్, కుంటాల వనజ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు బలేని వంశీధర్ రావు, రాజ్ కుమార్, స్థానిక ఉప సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్, నవీన్ కుమార్, వార్డు సభ్యులు మక్కపెల్లి మల్లేశం, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.



## వైద్య చికిత్సల కోసం పలువురికి ఎల్ ఒసిలు అందజేసిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** మెట్‌పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ వైద్య చికిత్సల నిమిత్తం పలువురికి ఎల్వోసీలు (LOC) అందజేశారు.అయిలాపూర్ గ్రామానికి చెందిన వెల్మ విజయకు రూ.75 వేల విలువైన ఎల్వోసీ,వెల్లుల్ల గ్రామానికి చెందిన జావ అశోక్‌కు రూ.1 లక్ష విలువైన ఎల్వోసీ, ముత్యంపేటకు చెందిన సుద్దాల రాజుకు రూ.75 వేల విలువైన ఎల్వోసీ,అలాగే మొగిలిపేట గ్రామానికి చెందిన ముక్కెర రాకేష్‌కు రూ.1 లక్ష విలువైన ఎల్వోసీని ఎమ్మెల్యే అందించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలిచి వైద్య సహాయం అందించడం ప్రభుత్వ బాధ్యత అని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు.

## సొంత ఇంటి కళ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో నెరవేరుతుంది

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామానికి చెందిన పసుల సునీత దేవయ్య, పోరండ్ల గ్రామానికి చెందిన పోతుగంటి లక్ష్మీ శ్రీనివాస్ ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపి ఇందిరమ్మ ఇళ్లను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ప్రారంభించి ఇద్దరికి చీరను కానుకగా ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో నిరుపేదల సొంత ఇంటి కళ నెరవేరుతుందని, ప్రతి గ్రామంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, ఎఎంసి ఛైర్మెన్ గడ్డం నారాయణరెడ్డి,సర్పంచ్లులు పల్లె లక్ష్మీ రవి,నక్క హరీష్, ప్రకాష్, వంశీ, మాజీ ఎఎంసి ఛైర్మెన్ కొలుగురి దామోదర్ రావు,మహేశ్వర్ రావు, ఉప సర్పంచులు బందేల రాజా శేఖర్, ముద్దం మల్లేశం, మాజీ ఎంపిటిసి శంకర్,పడిగేలా శ్రీనివాస్,శ్రీకాంత్, వార్డు సభ్యులు రమేష్ రాజ్ కుమార్,వార్డు సభ్యులు అధికారులు ,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల సొంతింటి కలను ప్రభుత్వం నెరవేర్చింది

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇళ్లను నిర్మించి వారి కలలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చిందని మొగిలిపేట గ్రామ సర్పంచ్ గోల్కొండ కళా రమేష్ అన్నారు.ఈ మేరకు గురువారం గ్రామంలో నిర్మించిన బొడ్డు చిన్నయ్య ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు.తమ సొంత ఇంటికి కలను నెరవేర్చిన రాష్ట్ర ప్రభుత్వానికి,గ్రామ కాంగ్రెస్ నాయకులకు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోల్కొండ కళా రమేష్,ఉప సర్పంచ్ దండావేని రాజేందర్, కాంగ్రెస్ నాయకులు వరద సురేష్,జలపతి రెడ్డి,తదితరులు ఉన్నారు.

## ఆవులను, గేదెలను రహదారులపై వదలొద్దు

**ప్రజాపక్షం/ఎండపల్లి :** ఆవులను, గేదెలను రహదారులపై వదలకుండా యజమానులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వెల్గటూర్ ఎస్ఐ ఉదయ్ కుమార్ కోరారు. బుధవారం ఎస్ఐ మాట్లాడుతూ ఇటీవలి కాలంలో యజమానులు లేకుండా రాత్రి పూట బయట సంచరిస్తున్న ఆవులు, ఎద్దులు,బర్రెల వంటి పశువుల వల్ల రోడ్ యాక్సిడెంట్స్ సమస్యలు పెరిగిపోవడం వలన ప్రజలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. దీనివల్ల యజమానులు అప్రమత్తంగా ఉండాలన్నారు.పశువుల యజమానులు తమ ఆవులు, ఎద్దులు, బర్రెలను రాత్రి సమయంలో తప్పనిసరిగా తమ ఇళ్ల వద్ద లేదా భద్రమైన ప్రదేశాల్లో కట్టివేసుకోవాలని కోరారు.ఎట్టి పరిస్థితుల్లోనూ రాత్రివేళ బయట రోడ్లపై లేదా ఖాళీ ప్రదేశాల్లో వదిలివేయరాదన్నారు.ఒకవేళ రాత్రి సమయంలో యజమానులు లేకుండా సంచరిస్తున్న పశువులు గుర్తించిన పక్షంలో, వాటిని "స్ట్రే అనిమల్స్"గా గుర్తించి గ్రామపంచాయతీ అధికారుల సహకారంతో ప్రభుత్వ అధీనంలోకి తీసుకునే చర్యలు చేపడతామని హెచ్చరించారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించి తమ పశువులను సంరక్షించుకోవడంతో పాటు అనుమానాస్పద వ్యక్తులు ,సంఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

# చిన్నారులను ఆశీర్వదించిన కటారి

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని ఇంకా పదుకో గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ కులం లచ్చయ్య ఇద్దరు కుమారులకు నిర్వహించిన పట్టు దోతుల కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి,మాజీ ఎంపీపీ ,మాజీ సింగల్ విండో చైర్మన్ ,మాజీ గ్రంథాలయ చైర్మన్,జిల్లా సీనియర్ నాయకులు కటారి చంద్రశేఖర రావు పాల్గొని చిన్నారుల ఆశీర్వదించారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పస్తం నారాయణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తూర్పాటి అంజి,కిష్టంపేట రమేష్ రెడ్డి రాజయ్య ,మల్లయ్య ,నవీన్,కృష్ణ,రాజు,తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన నిశాంత్




**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని చెందోలి గ్రామానికి చెందిన ముద్దుల మాన్యత మహేష్ వివాహ వేడుకల్లో పాల్గొని అనంతరం రాఘవపట్నం గ్రామానికి చెందిన నాగుల వెంకటేష్ పద్మ వివాహం బుధవారం జరగదా అట్టి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులనుఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుదు ముస్కు నిశాంత్ రెడ్డి ,ఏఎంసి చైర్మన్ భీమ సంతోష్. వారి వెంట సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ గౌడ్ ,కొలగాని జలంధర్ ,ఒరగంటి తిరుపతి ,ఉప సర్పంచ్ రవి మనోజ్ నాయకులు గడ్డం తిరుపతిరెడ్డి,తిరుపతి ,చిట్యాల శ్రీకాంత్,కనకరాజు,కళ్ళ రాజయ్య, శ్రీపాతుల మనోహర్ పాల్గొన్నారు.

# బక్రీద్ సందర్భంగా డిజిపి, సి.వి. ఆనంద్ కాన్ఫరెన్స్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణ, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు, గోవుల అక్రమ రవాణా నివారణ చర్యలపై రాష్ట్ర డిజిపి సి.వి. ఆనంద్ జిల్లా ఎస్పీలు, సిపీలు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకీ షర్మిల, ఐపిఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి బక్రీద్ పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా అన్ని ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగించాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. సరిహద్దు ప్రాంతాలు, ప్రధాన రహదారులు మరియు అనుమానాస్పద ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# ఉపాధిహామీ కార్మికులకు 200 పని దినాలు పెంచాలి




**ప్రజాపక్షం/రాయికల్ :** ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నాయిని శారధ కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.బుధవారం రాయికల్ మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం కరపత్రాన్ని కార్మికులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయంలోకి యంత్రాలు రావడంతో వ్యవసాయ కార్మికులకు పని దినాలు తగ్గిపోయాయని తద్వారా ఉపాధి హామీ చట్టం తప్ప మరొక మార్గం లేదని అందుకొరకే కార్మికులను ఆదుకోవడం కోసం 200 రోజుల పని దినాలు కల్పించాలన్నారు.2005 సంలో వామపక్ష పార్టీల పోరాట ఫలితముగా యూపీఏ మొదటి ప్రభుత్వం గ్రామీణ ఉపాధి చట్టం తెచ్చిందని,చట్టములో 100 రోజుల పని దినాలు గడ్డపార, పార,తట్టలు,టెంటు, త్రాగు నీరు, మెడికల్ కిట్,గడ్డపార సాన పట్టుటకు డబ్బులు ఫీ ల్డ్ అసిస్టెంట్లకు సహాయకుడిగా మేట్ల నియామకం వారికి అదనంగా కూలీ ఇప్పుడు అవి ఏవీ అమలు కావడం లేదని వాపోయారు.కొత్తవారికి జాబ్ కార్డులు ఇవ్వడం లేదని,ఊరు మారిన వారికి కార్డు మార్చడం లేదని, బిజెపి కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును మార్చి వీబీ జీ రామ్ జీ కొత్త చట్టం తీసుకొచ్చారని,గతంలో 10శాతం రాష్ట్ర బడ్జెట్ బాధ్యత ఉంటే ఇప్పుడు 40శాతం పెంచడం 125 పని దినాలు పెంచి కూలి తగ్గించి రోజు రెండు ఫోటోలు తీయడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లాలో సుమారు 140 గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్ల నియామకం లేదని,వీరికి 3,4,5 నెలలకు ఒకసారి జీతాలు ఇవ్వడం, ఇతర రాష్ట్రాలలో గ్రామీణ రోజ్ గార్ సేవక్ పేరున నెలకు రూ.లు18వేల జీతాలు ఇస్తున్నారని,తెలంగాణ రాష్ట్రంలో కేవలం రూ.లు12 వేలు జీతం ఇస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నారని అన్నారు.ఉపాధి కార్మికులకు చేసిన డబ్బులు ఆలస్యంగా ఇవ్వడం,ఎంత దూరం వెళ్లి పనులు చేసిన రవాణా ఖర్చులు ఇవ్వకపోవడం,కార్మికులకు గాయాలు అయితే నష్టపరిహారం కూడా ఇవ్వడం లేదని ,గాయముతో పని చేయని దినాలు కూలీలకు ఇవ్వడం లేదని, భీమా పథకం అమలు లేదని,పొమ్మనలేక పొగ పెట్టినట్లు ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయుటకు బిజెపి కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు.చట్టాన్ని కాపాడుటకు ఈనెల 15న అన్ని గ్రామాల్లో సమావేశాలు,నిరసనలు తెలుపాలని వీలైనంత ఎక్కువ ప్రచారముతో కార్మికులకు తెలియజేయాలని మన సంఘం పిలుపు ఇచ్చిందని, కార్మికులు సంఘటితంగా విజయవంతం చేయాలని కోరారు. కొత్త చట్టాన్ని రద్దు చేసి,పాత చట్టములో ఉన్న హక్కులు అమలు పరుచాలని,200 రోజులు పని దినాలు పెంచాలని,కూలీలకు కనీస వేతనం రూ.లు 600 లకు పెంచాలని,ఫీల్డ్ అసిస్టెంట్లకు పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా కనీస వేతనం 21వేల జీతం ఇవ్వాలని ప్రభుత్వానికి ఆమె డిమాండ్ చేశారు.

# పశువులను రాత్రి వేళల్లో రోడ్డుమీదకు వదలవద్దు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** రోడ్లపైకి పశువులను విడిచి పెడుతున్న గొల్లపల్లి మండల రైతులకు పోలీస్ శాఖ వారు ముఖ్య సూచనలు జారీ చేశారు .రైతులు తమ పశువులను రాత్రి వేళల్లో రహదారులు మీదకు వదిలి వేయవద్దని వాటిని జాగ్రత్తగా చూసుకోవాలని ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డి సూచించారు.ఇటీవలి కాలంలో యజమానులు లేకుండా రాత్రి పూట బయట సంచరిస్తున్న ఆవులు, ఎద్దులు, బర్రెల వంటి పశువుల వల్ల రహదారిపైనే ,కాకుండా సర్వీస్ రోడ్ల కాలనీలోని అంతర్గత రోడ్ల పైన ఇష్టారీతిన సంచరిస్తుండడం వల్ల ప్రజలకు రులకు రాత్రి వేళల్లో ప్రమాదాలు జరిగి ప్రజలకు ఇబ్బంది కరంగా మారుతోందని అన్నారు .తమ పశువులు రోడ్లపైకి రాకుండా యజమానులు అప్రమత్తంగా ఉండవలసిందిగా ఎస్సై సూచించారు.పశువుల యజమానులు తమ ఆవులు, ఎద్దులు, బర్రెలను రాత్రి సమయంలో తప్పనిసరిగా తమ ఇళ్ల వద్ద లేదా భద్రమైన ప్రదేశాల్లో కట్టివేసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రాత్రి వేళ బయట రోడ్లపై లేదా ఖాళీ ప్రదేశాల్లో వదిలివేయరాదు అని అన్నారు.ఒకవేళ రాత్రి సమయంలో యజమానులు లేకుండా సంచరిస్తున్న పశువులు గుర్తించిన పక్షంలో వాటిని "స్ట్రే అనిమల్స్"గా గుర్తించి గ్రామపంచాయతీ అధికారుల సహకారంతో ప్రభుత్వ అధీనంలోకి తీసుకునే చర్యలు చేపడతామని తెలిపారు.మండలం ప్రజలు పోలీసు శాఖకు సహకరించి తమ పశువులను సంరక్షించుకోవడంతో పాటు అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించవలసిందిగా ఎస్సై కోరారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

## నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడులు
## రైతులకు శాస్త్రవేత్తల సూచనలు



**ప్రజాపక్షం/మందమర్రి :** అందుగులపేట గ్రామంలో రైతులకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం ఆదివారం ఉత్సాహంగా జరిగింది. గ్రామ పరిధిలోని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, వ్యవసాయ నిపుణులు పంటల సాగులో ఆధునిక పద్ధతులు, సస్యరక్షణ చర్యలు, భూసారం పరిరక్షణపై కీలక సూచనలు చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డా. రాజేశ్వరి మాట్లాడుతూ, పంటల విజయానికి నాణ్యమైన విత్తనాల ఎంపిక అత్యంత ముఖ్యమని తెలిపారు.భూమి స్వభావం, నీటిపారుదల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు విత్తనాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. విత్తన శుద్ధి చేపట్టడం ద్వారా నేల మరియు విత్తనాల ద్వారా వ్యాపించే శిలీంద్రజాతి తెగుళ్లను సమర్థవంతంగా అరికట్టవచ్చని వివరించారు.ట్రైకోడెర్మా విరిడి, సూడోమోనాస్ వంటి జీవ శిలీంద్రనాశినులతో పాటు వేప కషాయం, వేపనూనె వినియోగం ద్వారా పంటలను చీడపీడల నుంచి రక్షించుకోవచ్చని చెప్పారు. ఈ విధానాలతో రైతులు నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. అలాగే పచ్చిరొట్ట ఎరువుల వినియోగం భూసారాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు.అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేస్తే ఎకరానికి 17 నుంచి 18 క్వింటాళ్ల వరకు దిగుబడి పొందే అవకాశం ఉందని డా. రాజేశ్వరి తెలిపారు. ఈ సాగు విధానంపై రైతులకు ప్రాయోగిక అవగాహన కల్పించారు.మరో శాస్త్రవేత్త డా. ఆలీబాబా మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో ఆర్థిక సంస్కరణల అవసరాన్ని వివరించారు. ముఖ్యంగా యూరియా అధిక వినియోగాన్ని తగ్గించి సమతుల ఎరువుల వినియోగంపై రైతులు దృష్టి పెట్టాలని సూచించారు.చెన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా పంట మార్పిడి విధానాన్ని పాటించాలని సూచించారు. వరి తర్వాత పెసర, మినుము, శనగ, కంది వంటి పప్పుధాన్య పంటలతో పాటు నువ్వులు, మొక్కజొన్న వంటి నూనెగింజల పంటలు సాగు చేయడం ద్వారా భూసారం పెరగడమే కాకుండా చీడపీడల ఉధృతి కూడా తగ్గుతుందని తెలిపారు.అధిక దిగుబడులు ఇచ్చే వరి దొడ్డు రకాల సాగులో భవిష్యత్తులో మార్కెటింగ్ సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేయాలని సూచించారు. కార్యక్రమం రైతుల్లో కొత్త సాగు విధానాలపై ఆసక్తి పెంచింది.

# ఐకెపి సెంటర్లలో ధాన్యం కొనుగోళ్లపై ఎంపీడీఓ పరిశీలన



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని యమపూర్,గోధూర్ గ్రామాల్లో బుధవారం ఎంపీడీఓ చిప్ప గణేష్ ఐకెపి కేంద్రాలను సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. వరి ధాన్యాలకు తూకం వేసే విధానం, లోడ్ చేసిన బస్తాల తరలింపులో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఎక్కువ మంది కార్మికులు,లారీలను వినియోగించి పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఎంపీడీవో సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు కనుక నాగేష్,బండి రాజేష్‌తో పాటు ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులకు అండగా ఉంటాం ..... ఎం.ఎల్.ఏ.

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్.టి.ఆర్. మినీ స్టేడియంలో విద్యా వారోత్సవాల సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాలు, కిట్లను ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివ్యాంగ విద్యార్థులను సమాజంలో గొప్ప స్థాయికి తీసుకురావడంలో తల్లిదండ్రుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం త్వరలో జిల్లాలో ఒక పెద్ద ఎత్తున మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి (డిఇఓ) భోజన్న, స్థానిక కౌన్సిలర్ గంజి రాజు, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, నారాయణ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు జింకసూరి, శ్రీరామోజి నరేష్, అర్జున్, శశాంక్, సాత్విక్, బీజేపీ నాయకులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# 49 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం / నర్సాపూర్ –జి :** నర్సాపూర్ మండల కేంద్రంలో బీజేఎల్పీ నేత ఎం.ఎల్.ఏ. ఏలాంటి మహేశ్వర్ రెడ్డి పర్యటించారు. ముందుగా గ్రామంలో రూ. 20 లక్షలతో పి.హెచ్.సి. హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మండలానికి చెందిన 49 లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం పెళ్ళైన ఆడ బిడ్డలకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామంటూ ఎన్నికల్లో బూటకపు హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, బిజెపి మండల అధ్యక్షులు బర్కుంట నరేందర్ సర్పంచ్ ప్రవీణ్ పటేల్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి , అర్జున్ సింగ్, దత్తూరాం, రాజేందర్, సుధాకర్, హరిలాల్, సాయికృష్ణ, చిన్ని విజయ్‌లు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని కాల్వ గ్రామంలో రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్త డా॥ జి.రవీందర్ రైతులకు సాగులో పాటించాల్సిన మెళకువలపై అవగాహన కల్పించారు. ప్రధానంగా యూరియా వాడకాన్ని తగ్గించడం సాగు వ్యయాన్ని నియంత్రించడం, నేల ఆరోగ్యాన్ని కాపాడటం మరియు రసాయనాల వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. పంట మార్పిడి, సేంద్రీయ వ్యవసాయం, మార్కెట్ ఆధారిత పంటల సాగు , నీటి పొదుపు పద్ధతుల ద్వారా తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించేలా యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి డి.రాజ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న పథకాలు, వాటి ఆవశ్యకతను వివరించారు. అనంతరం రైతులు అడిగిన పలు సందేహాలకు శాస్త్రవేత్తలు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రోజా, నర్సారెడ్డి, రమణ, బేకరి సుధాకర్, గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీడీ ఆకు సేకరణదారులు అప్రమత్తంగా ఉండాలి



ఎపిడిఒ అప్పయ్య

**ప్రజాపక్షం/సిర్పూర్ టీ :** బీడీ ఆకు సేకరించే టప్పుడు,సేకరణదారులు వన్యప్రాణుల నుండి రక్షణ కోసం గుంపులుగా వెళ్ళాలని, చప్పుడు చేస్తూ లేదా మాట్లాడుకుంటూ ఆకులు కోయాలని ఎఫ్డివో అప్పయ్య తెలిపారు.పులి సంచరించే ప్రాంతాలైన ఇటుకల పహాడ్, చీలపల్లి,మాలిని పరిసర ప్రాంతాల వారు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. సిర్పూర్ రేంజ్‌లోని పలు బీడీ ఆకు కల్లాలను పరిశీలించి, సేకరణదారులకు మరి యు కల్లా ఇంచార్జ్‌లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎఫ్ఆర్ఓ ప్రవీణ్ కుమార్, సెక్షన్ ఆఫీసర్లు అతారుద్దీన్, మోహన్ రావు, బీట్ ఆఫీసర్లు లక్ష్మి , షాహిద్, రవీనా పాల్గొన్నారు.

# ఆటో అతివేగం కారణంగా అదుపు తప్పి బోల్తా

9 మందికి గాయాలు, ఒకరి మృతి

**ప్రజాపక్షం/భైంసా :** మండలంలోని మాటేగాం సమీపంలో ఒక ఆటో అతివేగం కారణంగా అదుపుతప్పి ప్రమాదానికి గురైంది. ఆ ఆటోలో మొత్తం 9 మంది ప్రయాణికులు నిర్మల్‌లో జరిగిన ఒక ఫంక్షన్‌కు వెళ్ళి తిరిగి భైంసాకు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారందరిని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. దురదృష్టవశాత్తు ఒక వ్యక్తి సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. డ్రైవర్‌తో పాటు మరో 5 మంది మహిళలకు స్వల్ప గాయాలయ్యాయి. వీరందరూ భైంసాకు చెందిన వారే, ఈ ఘటనపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గోవుల అక్రమ రవాణాకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/తానూర్ :** బక్రీద్ సందర్భంగా గోవులు, దూడలు, ఆంబోతులు, వ్యవసాయానికి ఉపయోగపడే ఉత్తమ జాతి పశువుల అక్రమ రవాణా, జరగకుండా కఠిన చర్యలు చేపట్టాలని బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో బుధవారం తానూర్ ఎస్.ఐ. శేక్ జుబేర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బజరంగ్‌దళ్ యూత్ సభ్యులు ప్రసాద్, చంద్రకాంత్, మాట్లాడుతూ, గోమాత వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కీలకమని వారు పేర్కొన్నారు. గావో విశ్వస్య మాతర, అనే వేద వాక్యాన్ని ఉల్లంఘిస్తూ గోరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. మండలంలో చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బజరంగ్‌దళ్ గోసేవా విభాగం, తదితరులు ఉన్నారు.

# మ్యాట్రిమోనీ మోసం.. మహిళ గోల్డ్ చైన్‌తో పరార్



**ప్రజాపక్షం/హాజీపూర్ :** హాజీపూర్ మండలంలో మ్యాట్రిమోనీ సైట్ ద్వారా పరిచయమైన మహిళను నమ్మించి ఆమె గోల్డ్ చైన్ దోచుకున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. సాంకేతిక ఆధారాలతో నిందితుడి కదలికలను గుర్తించిన పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని, ఘటనలో ఉపయోగించిన వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.హాజీపూర్ ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం హాజీపూర్ మండలం చెందిన రజిత అనే మహిళ మే 1వ తేదీన తన మెడలో ఉన్న బంగారు గొలుసు చోరీకి గురైందని ఫిర్యాదు చేసింది.ఈ కేసును విచారించిన పోలీసులు ప్రకాశం జిల్లా వల్లపల్లి గ్రామానికి చెందిన కాళహస్తి శిరీష్ కుమార్‌ను నిందితుడిగా గుర్తించి అరెస్ట్ చేశారు.దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం నిందితుడు మ్యాట్రిమోనీ వెబ్‌సైట్ అయిన Shaadi.com ద్వారా రజిత ప్రొఫైల్‌ను లైక్ చేసి పరిచయం పెంచుకున్నాడని,తాను హైదరాబాద్ సెక్రటేరియట్‌లో ఉద్యోగం చేస్తున్నానని చెప్పి మహిళ నమ్మకం పొందాడు.పెళ్లి సంబంధం పేరుతో తరచూ మాట్లాడి ఆమెతో సన్నిహితంగా మెలిగినట్లు పోలీసులు తెలిపారు.ఏప్రిల్ నెలలో ఒకసారి కారులో వచ్చి ఆమెను కలిసిన నిందితుడు, అనంతరం మే 1వ తేదీన బైక్‌పై కర్ణమామిడి గ్రామానికి చేరుకున్నాడని, "నగలు చేయించాలి"అని చెప్పి మహిళను మంచిర్యాలకు తీసుకెళ్లాడని, అక్కడి నుండి తిరిగి వస్తున్న సమయంలో సాయంత్రం సుమారు 6:30 గంటల ప్రాంతంలో గుడిపేట గ్రామ శివారులో బంగారు గొలుసు మోడల్ చూడాలని అడిగి ఆమె మెడలోని చైన్ తీసుకున్నాడని, అనంతరం మహిళను బైక్‌పై నుంచి కిందకు నెట్టేసి అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు వెల్లడించారు.పోలీసుల విచారణలో నిందితుడి గత చరిత్ర కూడా బయటపడింది. 2013లో బైక్ దొంగతనాల కేసుల్లో అతనిపై కేసులు నమోదైనట్లు తెలిసింది. గతంలో బండపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శ్రీదేవి అనే మహిళను మోసం చేసిన కేసులో కూడా అతను జైలుకు వెళ్లినట్లు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు.ఫేక్ ప్రొఫైల్స్,తప్పుడు ఉద్యోగ వివరాలు చెప్పి మోసాలకు పాల్పడే వ్యక్తులు పెరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తలు తప్పనిసరి అని తెలిపారు.

# ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవనానికి సర్పంచ్ బ్రేక్



**ప్రజాపక్షం/చెన్నూరు :** ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకు సోమనపల్లి గ్రామపంచాయతీ నుంచి అవసరమైన తీర్మాన ప్రతిని ఇవ్వకుండా సర్పంచ్ తోకల మల్లేష్ కావాలనే జాప్యం చేస్తున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.కోట్ల రూపాయల నిధులతో గ్రామీణ పేద విద్యార్థుల భవిష్యత్తును మార్చే ఈ విద్యా ప్రాజెక్ట్, సర్పంచ్ నిర్లక్ష్యం కారణంగా నిలిచిపోయే పరిస్థితి నెలకొంది. పేద, గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే ప్రభుత్వ లక్ష్యానికి రాజకీయ అహంకారమే అడ్డుగోడగా మారిందని గ్రామస్థులు మండిపడుతున్నారు. గ్రామాభివృద్ధి కంటే వ్యక్తిగత వైఖరి ముఖ్యమా? అసలు అంటేనే ఈయనకు ఇష్టం ఉండదా అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,మంగళవారం సర్పంచ్‌కు షోకాజ్ నోటీసు జారీ చేశారు. వెంటనే వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ, స్పందించకపోతే తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం2018 సెక్షన్ 37(5) ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు ఆడితే ప్రజలు క్షమించరని గ్రామంలో తీవ్ర చర్చ జరుగుతోంది.కోట్ల రూపాయల విద్యా ప్రాజెక్ట్‌ను వ్యక్తిగత అహంకారానికి బలి చేయొద్దని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# సింగరేణి పాఠశాలల్లో డ్రాయింగ్ పోస్టులు భర్తీ చేయాలి



**ప్రజాపక్షం /మందమర్రి :** మంచిర్యాల జిల్లా మందమర్రి సింగరేణి హైస్కూల్‌లో ఇప్పటివరకు ఆర్ట్ & డ్రాయింగ్ ఉపాధ్యాయ పోస్టు మంజూరు కాకపోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు, కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థుల సృజనాత్మక అభివృద్ధికి కీలకమైన డ్రా యింగ్, సంగీత బోధనను నిర్లక్ష్యం చేయడం సరైంది కాదని వారు అభిప్రాయపడుతున్నారు.ఈ విషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని సంప్రదించగా,సింగరేణి యాజమాన్యం నుంచి ఇప్పటివరకు డ్రాయింగ్ పోస్టు మంజూరు కాలేదని తెలిపారు. పోస్టు మంజూరు అయితే విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయ న పేర్కొన్నారు.అదేవిధంగా డీజీఎం పర్సనల్ సిహెచ్ అశోక్‌ను సంప్రదించగా,కొత్తగూడెం సింగరేణి ఎడ్యుకేషనల్ జీఎంతో చర్చించి త్వరలోనే కాంట్రాక్ట్ పద్ధతిలో అయినా మందమర్రి సింగరేణి హైస్కూల్‌కు ఆర్ట్ & డ్రాయింగ్ టీచర్‌ను నియమించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి హైస్కూల్‌లో డ్రాయింగ్, మ్యూజిక్ వంటి సృజనాత్మక విభాగాలకు ఉపాధ్యాయులు ఉండాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ఆ నిబంధనలు అమలులో నిర్లక్ష్యం కొనసాగుతోందని తల్లిదండ్రులు మండిపడుతున్నారు. పాఠ్యాంశాలతో పాటు ఆటలు, పాటలు, చిత్రలేఖనం వంటి అంశాలు విద్యార్థుల మానసిక వికాసానికి, ఆత్మవిశ్వాసానికి దోహదపడతాయని వారు పేర్కొన్నారు.చిత్రలేఖనం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని, భవిష్యత్తులో ఉన్నత అవకాశాలకు కూడా ఇది దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. కనీసం ఈ విద్యా సంవత్సరానికైనా సింగరేణి యాజమాన్యం స్పందించి, అన్ని సింగరేణి పాఠశాలల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో అయినా డ్రాయింగ్ పోస్టులను భర్తీ చేయాలని విద్యార్థులు,తల్లిదండ్రులు,కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

# కౌటాల ప్రాంతంలోని పశువుల విక్రయశాల పరిశీలన

కౌటాల పశువుల విక్రయశాల, పెద్దబండ

చెక్‌పోస్ట్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్



**ప్రజాపక్షం/సిర్పూర్ టీ :** జిల్లా ఎస్పీ నితిక పంత్ గారు ఈరోజు కౌటాల ప్రాంతంలోని పశువుల విక్రయశాలను పరిశీలించి అక్కడి నిర్వాహకులు మరియు సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. పశువులకు సరిపడా నీరు, దాణా, గడ్డి అందించేలా చర్యలు తీసుకోవాలని,వాటికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.అలాగే ఆవుల కొనుగోలు, అమ్మకాలు సంతలలో నిషేధమని స్పష్టం చేశారు. పశువుల రవాణా, విక్రయాలకు సంబంధించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం సిర్పూర్ టి మండలంలోని పెద్దబండ చెక్‌పోస్ట్‌ను పరిశీలించిన ఎస్పీ గారు అక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు అందించారు. చెక్‌పోస్ట్ వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, సరైన ధ్రువపత్రా లు లేకుండా పశువులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. విధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించి అక్రమ రవాణాను అరికట్టడంలో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో కౌటాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కు మార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ




**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ పట్టణ జీవీఆర్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన నియోజక వర్గ ప్రజా ప్రతినిధుల అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఖానాపూర్ ఎం.ఎల్.ఏ. వెడ్మ బొజ్జు పటేల్, ఎం.ఎల్.ఏ. మాట్లాడుతూ 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా విద్యా వ్యవస్థ పైన సందర్పంచులకు, మున్సిపల్ ప్రజా ప్రతినిధులకు అవగాహన కోసమే ఈ కార్యక్రమ నిర్వహణ ఉద్దేశం అని ప్రజా ప్రభుత్వంలో పాఠశాలల అభివృద్ధి కొరకు మహజళా సంఘాల ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా విద్యార్థులకు అన్ని వసతులు కల్పించమని రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సమానమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. త్వరలోనే ఖానాపూర్ కేంద్రంగా తెలంగాణ మోడల్ స్కూలు ఏర్పాటు చేస్తా, ఏటిసి సెంటర్ ఏర్పాటు, పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం అన్నారు. అవగాహన కార్యక్రమానికి హాజరైన సర్పంచులకు గ్రామ అభివృద్ధి కొరకు కలెక్టర్‌తో మాట్లాడి 5 లక్షల రూపాయలు అధనంగా మంజూరు చేస్తామని ప్రజా ప్రతినిధులు రానున్న విద్యా సంవత్సరంలో అధికంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వం విద్యార్థుల కొరకు చేస్తున్న కార్యక్రమాలను గ్రామాల్లో వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అడిషనల్ కలక్టర్ వెంకటేశ్వర్లు, ఎం.ఆర్.ఓ. సుజాత, ఎంపిడిఓ రాధ, ఎం.ఇ.ఓ. సంధ్యారాణి, మున్సిపల్ కమీషనర్, సుందర్ సింగ్, మున్సిపల్ చైర్మెన్ అంకం మౌనిక, అధికారులు, సర్పంచ్‌లు మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో అన్నదాత అరిగోస

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** మండల కేంద్రంలోని మార్కెట్ యార్డును పరిశీలించిన ఎం.ఎల్.ఏ. ఏలేటి మహేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు అరిగోసలు పడుతున్నారని ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికీ అన్నదాతలు బలవుతున్నారని, అన్నారు. నేడు సారంగాపూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు పరిశీలించారు. మార్కెట్ యార్డులో ఎక్కడికక్కడ కుప్పలుగా పడి ఉన్న మొక్కజొన్నను చూసి అధికారులను నిలదీశారు. కొనుగోలుకు సంబంధించి ప్రక్రియను అధికారులు వేగవంతం చేయాలని సూచించారు. రైతుల వద్ద డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మొక్కజొన్న పంట పూర్తి స్థాయిలో కొనుగోలు కాక రైతులు ఇబ్బంది పడుతున్నారు. మరో వైపు కళ్ళాలకు వస్తుంది. అకాల వర్షాలు సంభవిస్తాయని ఒక వైపు రైతులు ఆందోళనకు గురవుతున్నారు. వెంటనే ప్రభుత్వం రైతులకు గన్నీ బ్యాగులు, లారీ ట్రాన్స్‌పోర్టుకు సంబంధించి ఏర్పాట్లను చేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడల రైతు ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపి నాయకులు , కార్యకర్తలు, గ్రామ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** మండలానికి చెందిన 208 లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి , షాది ముభారక్ చెక్కులను మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో బిజెఎల్పీ నేత ఎం.ఎల్.ఏ. ఏలేటి మహేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఆడబిడ్డలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదన్నారు. పెళ్ళైన ఆడబిడ్డలకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామంటూ బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని అన్నారు, రైతులు రైతు కూలీలు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు ఇలా అందరినీ మోసం చేసి అధికారంలోకి వచ్చారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నరేష్, మండల బిజెపి సీనియర్ నాయకులు, గ్రామాల సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## టిజి పాలిసెట్ 92.2 శాతం హాజరు

**ప్రజాపక్షం/నిజామాబాద్:** టీజీ పాలీసెట్ బుధవారం నగరంలోని ప్రభుత్వం పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించగా 92.2 శాతం హాజరయ్యారని ప్రిన్సిపాల్ రాంకుమార్ తెలిపారు. మొత్తం 6490 మందికి విద్యార్థులు పరీక్ష కోసం దరఖాస్తు చేసుకోగా 5984 మంది విద్యార్థులు హాజరయ్యారని బాలురు 239 మంది బాలికలు 267 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. టీజీ పాలిసెట్ 2026 పరీక్ష ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు తెలిపారు.

## 18 నుండి ధర్మావాణి ప్రారంభం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ ఆదేశాల మేరకు ఉమ్మడి నిజామాబాద్ సహాయక కమీషనర్ కార్యాలయంలో ఈనెల 18 నుండి ధర్మావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని సహాయ కమీషనర్ విజయ రామారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవాదాయ శాఖకు సంబంధించిన ఎలాంటి సమస్యలున్నా మా దృష్టికి తెచ్చినట్లయితే పరిష్కరిస్తామన్నారు. సమస్యలున్న వారు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని దేవాదాయ శాఖ కార్యాలయంలో హాజరై తమ అర్జీలు సమర్పించి తమ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు.

## ప్రైవేట్ ఉపాధ్యాయులపై అడ్మిషన్ల ఒత్తిడి ఆపాలి



ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మేస్రం భాస్కర్

**ప్రజాపక్షం/ఆదిలాబాద్ రూరల్:** ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను బోధనకు బదులుగా అడ్మిషన్లు తేవాలని వేధించడం తక్షణమే ఆపాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మేస్రం భాస్కర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రైవేట్ టీచర్లకు అడ్మిషన్ టార్గెట్లు విధించి, అవి పూర్తి చేయకపోతే ఉద్యోగాల నుండి తొలగిస్తామని, జీతాలు తగ్గిస్తామని యాజమాన్యాలు బెదిరించడం సరికాదన్నారు. ఉపాధ్యాయుల ప్రధాన భాధ్యత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమేనని, వారిపై వాణిజ్య ఒత్తిళ్లు తెచ్చి మార్కెటింగ్ ప్రతినిధులుగా మార్చడం అనైతికమని పేర్కొన్నారు. ఇలాంటి ఒత్తిళ్ల వల్ల విద్యా నాణ్యత దిగజారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రైవేట్ టీచర్ల హక్కులను కాపాడాలని, అన్యాయమైన టార్గెట్లను నిషేదిస్తూ మార్గదర్శకాలు జారీ చేయాలని కోరారు. ప్రైవేట్ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, ఫీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

# వేసవి సెలవుల్లో నైపుణ్యాల శిక్షణకు విద్యార్థుల ప్రాధాన్యత

### నిర్మల్ జిల్లాలో సందడిగా మారిన కంప్యూటర్ కేంద్రాలు



**ప్రజాపక్షం/నిర్మల్ :** వేసవి సెలవులు అంటే ఒకటప్పుడు కేవలం ఆటపాటలు, అమ్మమ్మ ఊరు, సరదా విహారయాత్రలు మాత్రమే గుర్తుకు వచ్చేవి. కానీ మారుతున్న కాలంతో పాటు విద్యార్థుల ఆలోచనా దోరణిలో కూడా పెను మార్పులు వచ్చాయి. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కేవలం పాఠ్యపుస్తకాల చదువు మాత్రమే సరిపోదని, అదనపు నైపుణ్యాలు ఉంటేనే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా గుర్తిస్తున్నారు. అందుకే ఈ ఏడాది వేసవి సెలవులను వృధా చేయకుండా ఏదైన కొత్త విషయాన్ని నేర్చుకోవాలనే తపనతో నిర్మల్ జిల్లాలోని విద్యార్థులు నైపుణ్యాభివృద్ధి బాట పట్టారు. జిల్లా కేంద్రమైన నిర్మల్‌తో పాటు భైంసా, ఖానాపూర్ పట్టణాల్లోని కంప్యూటర్ శిక్షణా సంస్థలు ప్రస్తుతం విద్యార్థుల రాకతో ఎంతో సందడిగా కనిపిస్తున్నాయి. సాధారణంగా సెలవుల సమయంలో ఉదయాన్నే నిద్రలేవడానికి ఇష్టపడని పిల్లలు సైతం, ఇప్పుడు ఉత్సాహంగా కంప్యూటర్ క్లాసులకు హాజరవుతుండటం విశేషం. 6 ఏళ్ళ చిన్నారుల నుండి 17 ఏళ్ళ ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు వయస్సుతో సంబంధం లేకుండా అందరూ తమకు నచ్చిన కోర్సుల్లో చేరుతున్నారు. ముఖ్యంగా టైపింగ్ మరియు కంప్యూటర్ బేసిక్స్‌పై విద్యార్థులు అమితమైన ఆసక్తిని కనబరుస్తున్నారు. ఒక్క రోజు కూడా వృధా చేయకుండా కేవలం 45 రోజుల వ్యవధిలో నైపుణ్యాన్ని సాధించాలనే పట్టుదలతో తరగతులకు హాజరవుతున్నారు. కోర్సుల విషయానికొస్తే విద్యార్థుల స్థాయిన బట్టి వివిధ రకాల సాఫ్ట్‌వేర్లను బోధిస్తున్నారు. ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎక్కువగా డిసిఏ , పిజిడిసిఏ వంటి కోర్సులను ఎంచుకుంటుండగా ఇంటర్మీడియట్, ఆపై చదువుతున్న వారు మాత్రం భవిష్యత్తులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా రాణించాలనే లక్ష్యంతో ఆటోక్యాడ్, జావా, పైథాన్, "సి" లాంగ్వేజ్, ట్యాలీ , అడ్వాన్స్‌డ్ ఎక్సెల్ వంటి కోర్సులపైదృష్టి సారిస్తున్నారు. ప్రతి రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు సాగే ఈ శిక్షణలో ప్రాక్టికల్స్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. గంట సేపు సిద్దాంతపరమైన విషయాలను వివరిస్తుంటే మరో రెండు మూడు గంటల పాటు విద్యార్థులు కంప్యూటర్ల ముందు కూర్చుని స్వయంగా అభ్యాసం చేస్తున్నారు. టైపింగ్ వేగాన్ని పెంచుకోవడం వల్ల భవిష్యత్తులో ప్రాజెక్ట్ వర్క్‌లు , ఆఫీస్ పనులలో వేగంగా పనిచేయవచ్చని విద్యార్థులు భావిస్తున్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత ప్రతి విద్యార్థికి సర్టిఫికేట్ అందజేస్తామని సంస్థలు ప్రకటించడంతో అడ్మిషన్ల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. సెల్‌ఫోన్లు, వీడియో గేమ్స్‌కు బానిస అవ్వకుండా, ఇలా ఉపయోగకరమైన విద్యను అభ్యసించడం విద్యార్థుల మేథోవికాసానికి ఎంతో తోడ్పడుతుంది. మొత్తానికి నిర్మల్ జిల్లాలో వేసవి సెలవులు విజ్ఞానానికి మరియు వినోదానికి మేళవింపుగా మారి, విద్యార్థుల కేరీర్‌కు గట్టి పునాది వేస్తున్నాయి.

# అన్నదాతల అరిగోసకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత



**ప్రజాపక్షం / సారంగాపూర్ :** రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా తెలంగాణలో అన్నదాతలు అరిగోస పడుతున్నారని బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎం.ఎల్.ఏ. ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. బుధవారం ఆయన సారంగాపూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌ను సందర్శించి, అక్కడ పేరుకుపోయిన మొక్కజొన్న కుప్పలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్న ఆయన, అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రైతును వేదిస్తే ఊరుకోం మార్కెట్ యార్డ్‌లో కొనుగోలు ప్రక్రియ మందకోడిగా సాగడంపై ఎం.ఎల్.ఏ. అధికారులను నిలదీశారు. పంట కొనుగోలులో జాప్యం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని హితవు పలికారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల నుంచి ఎవరైనా అక్రమంగా డబ్బులు వసూలు చేసినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అకాల వర్షాల సూచనలు ఉన్న నేపథ్యంలో, రైతులు ఆందోళన చెందుతున్నారని, ప్రభుత్వం తక్షణమే గన్నీ బ్యాగులు, లారీ ట్రాన్స్‌పోర్టు ఏర్పాట్లను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న వరి రైతులకు భరోసా ఒకవైపు మొక్కజొన్న కొనుగోలు కాక రైతులు అవస్థలు పడుతుంటే, మరోవైపు వరిధాన్యం కోతకు వచ్చి కల్లాల్లో చేరుతోందని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి రైతులకు అండగా నిలవాలని, లేనిపక్షంలో బీజేపి పక్షాన పెద్ద ఎత్తున రైతు ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరపాలి

### తెలంగాణ రాష్ట్ర డిజిపి సి.వి. ఆనంద్

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్:** బక్రీద్ పండుగను ప్రజలు ప్రశాం త వాతావరణంలో, పరస్పర సహకారంతో జరుపుకునేలా పోలీసుశాఖ సమన్వయంతో పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర డిజిపి సి.వి. ఆనంద్ అన్నారు. బుధవారం బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణపై జిల్లాస్థాయి పోలీసు అధికారులతో విడియో కాన్ఫరెన్సును రాష్ట్ర డిజిపి సి.వి. ఆనంద్ నిర్వహించారు. విడియో కాన్ఫరెన్సులో అన్ని కమిషనరేట్లు, జిల్లాల ఎస్‌పిలు, పోలీసు కమిషనర్లు, అదనపు డిసిపిలు, ఏసిపిలు, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బక్రీద్ పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో, పరస్పర సహకారంతో జరుపుకునేలా పోలీసు శాఖ సమన్వయంతో పనిచేయాలని, ముఖ్యంగా ప్రార్థనా స్తలలు, ఈద్గాలు, మసీదులు, ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాలు జనసంచారం అధికంగా ఉండే ప్రదేశాలలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించి, వాహన రాకపోకలను సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా ఎలాంటి అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులు లేదా వదంతులు వ్యాప్తి చెందకుండా సైబర్ మానిటరింగ్ ను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. ఎలాంటి అనుమానాస్పద సమాచారం వచ్చినా వెంటనే స్తానిక పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అంతేకాకుండా మతపెద్దలు, ప్రజాప్రతినిదులు, శాంతి కమిటి సభ్యులతో ముందస్తుగా సమావేశాలు నిర్వహించి సామరస్య వాతావరణం నెలకొల్పాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సున్నిత ప్రాంతాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, డ్రోన్ కెమెరాలు, సిసి కెమెరాల పర్యవేక్షణతో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలన్నారు. నిజామాబాద్ జిల్లాలోని రెంజల్ పోలీసు స్టేషన్ పరిధిలోగల సాతాపూర్ వద్ద జరిగేటటువంటి పశువుల సంతలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పండుగ విదుల్లో పాల్గొనే పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ఎక్కడైనా చిన్న ఘటన జరిగినా వెంటనే స్పందించి పరిస్తితిని అదుపులోకి తీసుకురావాలని సూచించారు. పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య, అదనపు డిసిపి అడ్మిన్ ఎన్.శుభం ప్రకాష్, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) కిరణ్ కుమార్, జాయింట్ డైరెక్టర్ అనిమల్ హస్బెండ్ డిపార్టుమెంటు గంగాధర్, ట్రాఫిక్ ఏసిపిలు ప్రకాష్, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, మస్తాన్ అలీ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ విద్యా వారోత్సవాలు

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యా ప్రమాణాలను నిర్వర్తించేలా చూడాలని నిజామాబాద్ నగర మేయర్ కె. ఉమారాణి అన్నారు. బుదవారం ఐడిఓసి మీటింగ్ హాల్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక వర్క్‌సాప్‌లో భాగంగా కార్పొరేటర్ల కోసం నిజామాబాద్ అర్బన్ విద్యా వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్తులకు కావలసిన మౌలిక వసతుల కల్పన కల్పించాలన్నారు. పాఠశాల ప్రారంభానికి ముందుగానే అన్ని ఏర్పాట్లు చేసి విద్యార్థులు విద్యాభ్యాసానికి అనుకూల వాతావరణ ఏర్పాటు భావించాలని అన్నారు. కార్యక్రమంలో ఎం. సాయిరెడ్డి, నోడల్ అధికారి (ఎంఇవో నిజామాబాద్ సౌత్) ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, డిప్యూటి మేయర్, రైతు ప్రణాళిక కమిటి సభ్యుడు గడుగు గంగాదర్, కార్పొరేటర్లు, జిజిసి అసిస్టెంట్ ప్రొఫెసర్, ఆర్‌విఎస్ గౌడ్, ఎంఈవో నార్త్, జిహెచ్‌ఎంలు, ఆర్‌పిఎస్‌లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించండిః

### తహసీల్దార్ రాజమోహన్

**ప్రజాపక్షం/తలమడుగుః** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జనాభా గణన, ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ రాజమోహన్ కోరారు. బుధవారం మండలంలోని దేవపూర్ గ్రామంలో సర్వే నిర్వహిస్తున్న అధికారులతో ఆయన మాట్లాడారు. ఎన్యూమరేటర్లు గ్రామ వివరాలు, ఇళ్ల సంఖ్య, జనాభా వంట అంశాలను సేకరించి మ్యాపింగ్ చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి, ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రతి ఇంటి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. సర్వేలో ఏవైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంతోష్, ఉపసర్పంచ్ శ్రీరాములు, కిరణ్ కుమార్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## వెంచిర్యాలలో విడిసిల ఆగడాలు

### కుల బహిష్కరణలు

### ప్రశ్నిస్తే భౌతిక దాడులు

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** పల్లెటూర్లు దేశానిక పట్టుకొమ్మలు. అటువంటి పల్లెటూర్లలో విడిసిల రాజరిక పోకడలతో కుల బహిష్కరణలు, ప్రశ్నిస్తే బౌతిక దాడులతో సభ్య సమాజాన్ని వీరి చేష్టలతో ముక్కున వేలేసుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే... బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్ మండలం వెంచిర్యాలలో గురుడు కాపు (రెడ్డి) 25 కుటుంబాలను కుల బహిస్కరణ చేయడంతోపాటు గత మంగళవారం మే 12న గురడికాపు సంఘ ప్రహరీగోడను విడిసి సభ్యులు కూల్చేసిన సంఘటన నెలకొందని బహిష్కరణకు గురైన గురుడి కాపు రైతు సంఘ అధ్యక్షులు రాజేందర్ అన్నారు. బుధవారం స్తానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాజులు, రాజ్యాలు, రాచరికలు పోయి ప్రజాస్వామ్య దేశంలో గ్రామాభివృద్ధి కమిటిల పేరున అరాచకాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. కాబట్టి అరాచకాల నుండి తమను కాపాడమని వెంచిర్యాల గురడికాపు 25 కుటుంబాలు ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నారు. గ్రామాభివృద్ధి కమిటి సభ్యులతో తమకు ప్రాణ హాని ఉందని, తమను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు. కార్యక్రమంలో కుల బహిష్కరణకు గురైన 25 కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న బుట్టలతో కేదార్‌నాథ్ ఆలయ నమూనా నిర్మాణం

**ప్రజాపక్షం/ భైంసా :** భైంసా మండలంలోని మాటేగాం గ్రామ సమీపంలో బేయర్ కంపెనీ మొక్కజొన్న బుట్టలతో కేదార్‌నాథ్ నమూనా ఆలయాన్ని నిర్మించి, వారం రోజుల పాటు భక్తుల సందర్శన కోసం ఉంచారు. బుదవారం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎం.ఎల్.ఏ. రామారావు పటేల్ హాజరై ఆలయంలో పూజలు నిర్వహించారు. కంపెనీవారు వినూత్న రీతిలో ప్రదర్శన చేపట్టడం అభినందనీయమన్నారు. మరింత నూతన వంగడాలను కంపెనీలు సృష్టించి అధిక దిగుబడి సాధించేలా పాటుపడాలని సూచించారు. కంపెనీ ప్రతినిధులు రైతులకు అవగాహన కల్పించి రైతు లాభం పొందేలా చూడాలన్నారు. బేయర్ కంపనీ డీ కోల్డ్ మొక్కజొన్న 9217 రకం బాగుందన్నారు. కాలనికి అనుగుణంగా పంటలను వేస్తూ రైతులు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నమూనా ఆలయాన్ని సందర్శించడానికి వచ్చిన ఎం.ఎల్.ఏ.కి స్వాగతించి , శాలువాతో సన్మానించారు. అదే విధంగా ఈ సందర్శన క్షేత్రాన్ని చూడడానికి పెద్ద మొత్తంలో ప్రజలు తరలివస్తున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఎటిఎం దొంగతనానికి ప్రయత్నించిన వ్యక్తి అరెస్ట్

**ప్రజాపక్షం/ తలమడుగుః** మండల కేంద్రం లోని మహారాష్ట్ర బ్యాంకు పక్కన గల ఏటీఎంలో దొంగతానికి ప్రయత్నించిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్సై రాధిక తెలిపిన వివరాల ప్రకారం .. మంగళవారం రాత్రి గుర్తుతె లియని వ్యక్తి ఏటీఎంను పగులగొట్టేందుకు ప్రయత్నించాడు. బ్యాంకు మేనేజర్ కాకర్ల వెంకట సాయి కిరణ్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. జైనథ్ మండలం మాకోడ గ్రామానికి చెందిన రామిల్లి కిరణ్ ఈ చోరీకి ప్రయత్నించినట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## గుడిపేట వాకర్స్ క్లబ్‌కు నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/హాజీపూర్ :** మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఒడ్డే రవి, కార్యదర్శిగా దొమ్మటి బాపు ఎన్నికయ్యారు. వారు మాట్లాడుతూ బుగ్గగట్టు సమీపంలో వాకింగ్ చేసే వారికి వర్షాకాలంలో ఇబ్బం దులు కలగకుండా ఫ్లాట్‌ఫామ్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. క్లబ్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తా మని నూతన సభ్యులు పేర్కొన్నారు.

## నాచుపల్లి సర్పంచ్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు



**ప్రజాపక్షం/కొడిమ్యాల :** కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామం లో బుధవారం రోజున గ్రామ సర్పంచ్ బొడ్డేల్లి నాగమణి ఉప సర్పంచ్ ఇరికి మమత గారి ఆధ్వర్యంలో ఆరోగ్య సూరక్షణ కోసం కరీంనగర్ సన్ రైస్ హాస్పిటల్ వారి సౌజన్యం తో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది ఈ శిభిరం లో సుమారు 200 మంది గ్రామస్తు ఆరోగ్య పరీక్షలు చేయించు కున్నారు ఇట్టి కార్యక్రమం లో బొడ్డేల్లి భరత్ నాచుపల్లి ఆర్.ఏం.పి , పి.ఏం.పి, దీకొండ ఆనంద్ కోలా గంగాధర్ ఇరికి ప్రసాద్ రాయణవేణి హనుమండ్లు మునుగురి అంజయ్య తుపాకుల మహేష్ ,సన్ రైస్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ బాలు క్యాంప్ మేనేజర్ కే. రాజేందర్ వైద్యురాలు డా..రమణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అత్యవసరంలో 21వ సారి రక్తదానం చేసిన బొమ్మెల శివ

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం యూత్ వైస్ చైర్మన్, మెట్‌పల్లి లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న సామాజిక సేవకుడు బొమ్మెల శివ అత్యవసర సమయంలో రక్తదానం చేసి మరో సారి మానవత్వాన్ని చాటుకున్నారు.మెట్‌పల్లి పట్టణంలోని పద్మాక్షి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వెంకట్రావుపేటకు చెందిన మాధురి అనే మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరమని వైద్యులు సూచించారు. దీంతో పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం ప్రయత్నిస్తూ రక్తదాతల సంధానకర్త ఎనుగందుల ఉదయ్ కుమార్‌ను సంప్రదించారు.సమాచారం అందుకున్న శాశ్వత రక్తదాత బొమ్మెల శివ వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్‌కు వెళ్లి రక్తదానం చేశారు.దీంతో బాధిత కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.శివ గతంలో కూడా కరీంనగర్, హైదరాబాద్, నిజామాబాద్, జగిత్యాల తదితర ప్రాంతాలకు స్వంత ఖర్చులతో వెళ్లి రక్తదానం, ప్లేట్లెట్స్, ప్లాస్మా దానం చేసినట్లు తెలిపారు. కరోనా సమయంలో కూడా పలువురికి ప్లాస్మా దానం చేసి సేవాభావాన్ని చాటుకున్నారు.అత్యవసర సమయంలో 21వ సారి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచిన శివను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల సంధానకర్త ఉదయ్‌కుమార్, వంజరి సంఘం సభ్యులు,లారీ ఓనర్స్ యూనియన్ సభ్యులు, స్నేహితులు అభినందించారు.



## కోతుల బెడద నివారణకు నూతన బోను ఏర్పాటు

### సర్పంచ్ రవీందర్ రావు

**ప్రజాపక్షం/ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న కోతుల బెడదను నివారించేందుకు గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో నూతన బోనును ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ సూధటి రవీందర్ రావు తెలిపారు.బుధవారం మండల కేంద్రంలో నూతన బోను ద్వారా కోతుల వేటను ఆయన అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రవీందర్ రావు మాట్లాడుతూ గ్రామ ప్రజల రక్షణ, సౌకర్యార్థం పంచాయతీ నిధులతో ఈ కొత్త బోనును సిద్ధం చేశామని చెప్పారు.నేటి నుండి కోతులను పట్టే ప్రక్రియ ప్రారంభమైందని,మండల కేంద్రంలోని ఏ వార్డులోనైనా కోతుల గుంపులు ఉండి ఇబ్బంది పెడుతుంటే వెంటనే గ్రామ పంచాయతీ సిబ్బందికి సమాచారం అందించాలని ఆయన గ్రామస్థులను కోరారు. సమాచారం అందిన వెంటనే సిబ్బంది అక్కడికి చేరుకుని కోతులను బంధించి ఆ కోతులను దూర ప్రాంతంలోని అడవిలో వదిలేయడం జరుగుతుందని సర్పంచ్ పేర్కొన్నారు.



## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలోని జిల్లెల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సిద్ధ రామయ్య కుంటలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్ద బుధవారం కూలీలకు సర్పంచ్ గడ్డం రాజేశం మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఎండల తీవ్రత దృష్ట్యా కూలీల సౌకర్యార్థం గ్రామ సర్పంచ్ గడ్డం రాజేశం, ఉప సర్పంచ్ జన్ని శ్రీవాణి ప్రవీణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎండ వేడిమి నుంచి ఉపశమనం కలిగించేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు తీసుకున్న ఈ చొరవపై ఉపాధి కూలీలు హర్షం వ్యక్తం చేశారు.ఈ పంపిణీ కార్యక్రమంలో వార్డు సభ్యులు గడ్డం గట్టయ్య,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,జన్ను గంగారం తోపాటు నాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో టియుడబ్ల్యూజె ముందంజ



**ప్రజాపక్షం/చిట్యాల :** పాత్రికేయుల సమస్యలను పరిష్కరించడంలో టియుడబ్ల్యూజె యూనియన్ ముందంజలో ఉంటుందని యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఏళ్ళ బయ్యన్న అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం జరిగిన యూనియన్ మండల సర్వసభ్య సమావేశం, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా ప్రెస్‌క్లబ్ కార్యదర్శి పెద్ది నరేందర్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడియేషన్‌ల మంజూరు విషయంలో చొరవ తీసుకుని అనేక మంది జర్నలిస్టులకు కార్డులు ఇప్పించడం జరుగుతుందన్నారు. గతంలో కంటే ఎక్కువ సంఖ్యలో అక్రిడిటేషన్లు జారీ అవుతున్న విషయాన్ని పాత్రికేయులు గమనించాలన్నారు. అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఇండ్ల స్థలాల కేటాయింపు అంశాన్ని సంభందిత మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో యూనియన్ నాయకులు సంప్రదింపులు జరుపుతున్నారని, త్వరలోనే ఇండ్లు, ఇండ్ల స్థలాల కళ నెరవేరుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా యూనియన్ సభ్యత్వ కార్యక్రమం జరుగుతుందని, పాత్రికేయ సోదరులు సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని, సంఘాన్ని బలోపేతం చేయాలని బయ్యన్న కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మెండె వెంకన్న, పోకల కరుణాకర్, కోశాధికారి చెరుపల్లి శ్రీనివాస్, నాయకులు మిర్యాల ప్రకాష్, ఏళ్ళ వెంకన్న, సూరెపల్లి సూర్యనారాయణ, కూనూరు మధు, అమరోజు వెంకన్న, జిట్ట మల్లేష్, పాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలిః కలెక్టర్

**ప్రజాపక్షం/మావలః** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేందుకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. బుధవారం రిమ్స్ ఆడిటోరియంలో సర్పంచులు, కౌన్సిలర్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. గత రెండేళ్లలో రూ. 40కోట్లతో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. బడిబాట ద్వారా అంగన్‌వాడీ పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని, డ్రాపౌట్స్ లేకుండా పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, మెరుగైన వసతులు ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిల్ వైస్ చైర్మన్ రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## జనగణనను పకడ్బందీగా నిర్వహించాలిః కలెక్టర్

**ప్రజాపక్షం/మావలః** జిల్లాలో జనగణన ప్రక్రియను ఎలాంటి తప్పులు లేకుండా పకడ్బందిగా నిర్వహించాలని కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని శాంతినగర్, బొక్కలగూడ ప్రాంతాల్లో జరుగుతున్న సర్వేను ఆయన తనిఖీ చేశారు. ఎన్యుమరేటర్లు సిద్ధం చేసిన మ్యాపులు, సెన్సస్ నంబర్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రేపటి నుండి యాప్ ద్వారా డేటా నమోదు ప్రారంభం కానున్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఇంటి వివరాలను ఖచ్చితత్వంతో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో మాస్టర్ ట్రైనర్ శ్రీహరి బాబు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు పట్టణంలోని లాడ్జీల నిర్వాహకులతో డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ.. లాడ్జీలకు వచ్చే వారి గుర్తింపు కార్డులు, ఫోన్ నంబర్లను తప్పనిసరిగా తనిఖీ చేయాలని సూచించారు. గంజాయి విక్రయదారులు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు గదులు ఇవ్వవద్దని హెచ్చరించారు. బస చేసిన వారి వివరాలను ప్రతి వారం పోలీసులకు అందజేయాలన్నారు. ఎద్దైనా అనుమానం వస్తే వెంటనే సమాచారం అందించాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐలు సునీల్ కుమార్, నాగరాజు, ఫణిందర్, ఎస్సైలు పాల్గొన్నారు.

## హత్య కేసును 24 గంటల్లో ఛేదించిన పోలీసులు

**ప్రజాపక్షం/మావలః** మావల పోలీస్ స్టేషన్ జరిగిన హత్య కేసును పోలీసులు 24 గంటల్లో ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు. మే 11 రాత్రి పద్మనాయక గార్డెన్ రోడ్డు సమీపంలో బర్కుంటి శివన్న తలకు గాయాలతో మృతి చెందారు. కేసు నమోదు చేసిన పోలీసులు సీసీటీవీ పుటేజ్ ఆధారంగా శాంతినగర్‌కు చెందిన నల్లావార్ పోశెట్టిని నిందితుడిగా గుర్తించారు. స్క్రాప్ వ్యాపారం, పాత కక్షల నేపథ్యంలో మద్యం మత్తులో ఉన్న శివన్నపై రాయితో దాడి చేసి హత్య చేసినట్లు విచారణలో తేలింది. ఘటనా స్థలం నుండి హత్యకు ఉపయోగించిన రాయి, కొడవలిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై బీఎన్ఎస్ సెక్షన్ 103(1) కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఐపీఎస్ రాహుల్ కాంత్, సీఐ కర్ర స్వామి పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నేత



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామానికి చెందిన జెట్టావేన రాజయ్య కుమారుడు దేవేందర్ – మనుష వివాహ వేడుక బుధవారం అత్యంత వైభవంగా జరిగింది.ఈ శుభకార్యానికి పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కల్యాణ వేదికపై నూతన వధూవరులను సర్పంచ్ సిలివేరి జ్యోతిలక్ష్మ ణ్ తో కలిసి పుష్పగుచ్చంతో అభినందించి,అక్షింతలు వేసి ఆశీర్వదించారు.వారి వైవాహిక జీవితం సంతోషంగా సాగాలని ఆకాంక్షించారు.హాజరైన వారిలో చొప్పరి సదానందం,సర్పంచ్ చిలివేరి జ్యోతిలక్ష్మ ణ్,వార్డు సభ్యులు కోమల్ల సంధ్య తిరుపతి, కళావేనా దేవరాజ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు రవి తోపాటు తదితరులు పాల్గొన్నారు.